నవతెలంగాణ

మెదక్

శుక్రవారం | 20 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్చరాదు



అర్యవైశ్య మహాసభ నాయకులు

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్చాలనే విషయాన్ని ప్రభుత్వం పునరాలోచన చేయాలని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు తోపాజీ ఆనంత కిషన్ గుప్త, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మునిగాల మాణిక్ ప్రభు గుప్త, జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు జూకంటి లక్ష్మణ్ గుప్త, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకోటి దయాకర్ గుప్త, జిల్లా కోశాధికారి బొమ్మ చంద్రశేఖర్గుప్త, జిల్లా అధనపు ప్రధాన కార్యదర్శి బెజగం శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. గురువారం నారాయణఖేడ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ పొట్టిశ్రీరాములు బాష ప్రతిపాదికన రాష్ట్రాల విభజన కోసం తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని అమరణ నిరాహార దీక్ష చేసి, తనప్రాణాలను ఆత్మబలిదానం చేసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించారన్నారు. ఆయన ఏప్రాంతానికో, ఏ రాష్ట్రానికో చెందిన వ్యక్తిగాకాకుండా దేశం గర్వించదగ్గ నాయకుడన్నారు. అందువల్ల ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం పేరును సుర వరం ప్రతాపరెడ్డి పేరుగా మార్చాలని ఆలోచిస్తుందని, ఈ విషయాన్ని పునరాలోచన చేయాలన్నారు. సురవరం ప్రతాపరెడ్డి పేరును కూడా ఏదైనా కొత్త ప్రాజెక్టుకు పెట్టి తెలుగు విశ్వవిద్యాలయం పేరు యధావిధిగా ఉంచాలని కోరారు.

మిషన్ భగీరథ పైపులైన్ పగిలి వృధా అవుతున్న నీరు

నవ తెలంగాణ-చౌటకూర్



మండల కేంద్రంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో మిషన్ భగీరథ పైపు లైన్ పగిలిపోవడంతో నీరు వృథాగా పోతోంది. చెరువులోకి వర్షపు నీరు వెళ్లేందుకు కాలువ కూడా అక్కడే ఉంది. కావున అధికారులు వెంటనే అప్రమత్తమై నీరు కలుషితం కాకుండా పైపులైన్ మరమ్మతులు చేసి నీటిని వృథా పోకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రైతులకు.. భరోసా ఎప్పుడో..!





ఉమ్మడి మెదక్ జిల్లాలో 2024 జనవరిలో నిర్వహించిన...

ప్రజా పాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులు

జిల్లా	రైతులు	కౌలు రైతులు	వ్యవసాయ కూలీలు
సంగారెడ్డి	164315	9739	145891
మెదక్	145709	6579	126343
సిద్దిపేట	172414	8033	144818
మొత్తం	482438	24351	417052

- రైతులు 482438...కౌలు రైతులు 24351
- వ్యవసాయ కూలీలు 417052 మంది ఎదురుచూపు
- ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న 923841 మంది
- అమలుకు నోచని 'రైతు భరోసా' పథకం
- కౌలుదారులు, వ్యవసాయ కూలీల గుర్తింపు ప్రక్రియ ఎప్పుడో
- దసరా వరకు రైతు భరోసా అమలు అంటున్న సర్కార్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల్లో అత్యధిక మందిని ప్రభావితం చేసే రైతు భరోసా పథకం అమలుకు నోచట్లేదు. గత ప్రభుత్వం రైతు బంధు అమలు చేసింది. ఆ పథకం స్థానంలో రైతులతో పాటు కౌలుదారులు, వ్యవసాయ కూలీలకు కూడా రైతు భరోసా కింద ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆరు గ్యారంటీల్లో కొన్ని పథకాల్ని అమలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది మంది కుటుంబాల్ని ప్రభావితం చేసే రైతు భరోసా కింద రూ.15000 ఇచ్చే ప్రక్రియ మాత్రం కార్యరూపం దాల్చట్లేదు. దరసా వరకు రైతు భరోసా అమలు చేస్తామని ప్రభుత్వం చెబుతున్నా కౌలు దారులు, వ్యవసాయ కూలీల గుర్తింపును మాత్రం పట్టించుకోవడంలేదు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా రైతులు, కౌలు రైతులు, భూమిలేని వ్యవసాయ కూలీలు రైతు భరోసా కోసం ఎదురు చూస్తున్నారు.

ప్రజా పాలనలో దరఖాస్తులు

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల్ని అమలు చేసేందుకు సిద్ధపడి లబ్దిదారుల నుంచి దరఖాస్తుల్ని స్వీకరించింది. ఈ ఏడాది జనవరి రెండో వారంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పాలన కార్యక్రమం కింద 11 రకాల పథకాల కోసం ప్రజల నుంచి గ్రామ సభలు పెట్టి దరఖాస్తుల్ని స్వీకరించారు. ప్రజల నుంచి తీసుకున్న దరఖాస్తుల వివరాల్ని ప్రత్యేక వెబ్‌సైట్‌లో పొందుపర్చారు. అందులో ఇప్పటికే కొన్ని పథకాల్ని అమలు చేశారు. ముఖ్యంగా రైతు భరోసా పథకాన్ని అమలు చేయలేదు. వివిధ పథకాల కోసం ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి 9.42 లక్షల కుటుంబాల నుంచి 4267527 దరఖాస్తులు వచ్చాయి. మూడు జిల్లాల్లోనూ వేర్వేరు పథకాల కోసం దరఖాస్తులు వచ్చాయి. రైతు భరోసా కింద రైతులకు ఏటా ఎకరాకు రూ.15000, రైతులకు రూ.15000, భూమిలేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని ప్రభుత్వం చెప్పింది. దీంతో సంగారెడ్డి జిల్లాలో రైతులు 164315 మంది, కౌలు రైతులు 9739 మంది, వ్యవసాయ కూలీలు 145891 మంది ప్రజా పాలనలో దరఖాస్తు చేశారు. మెదక్ జిల్లాలో రైతులు145709 మంది, కౌలు రైతులు 6579 మంది, వ్యవసాయ కూలీలు 126343 మంది దరఖాస్తు చేశారు. సిద్దిపేట జిల్లాలో రైతులు172414 మంది, కౌలు రైతులు 8033 మంది, వ్యవసాయ కూలీలు 144818 మంది దరఖాస్తు చేశారు.

9 నెల్లుగా ఎదురుచూపు

రాష్ట్ర ప్రభుత్వం గత యాసంగీ సీజన్‌కు ముందే అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి రాగానే రైతులకు రైతు భరోసా కింద రూ.15 వేల పెట్టుబడి సాయం అంధిస్తామని ప్రకటించింది. అధికారంలోకి వచ్చి 9 నెల్ల పూర్తయినా ఇప్పటి వరకు రైతులకు రైతు భరోసా కింద పైసా సాయం చేయలేదు. కనీసం ఈ ఖరీఫ్ సీజన్‌లోనైనా రైతులకు పంటల సాగుకు ఉపయోగపడేలా పెట్టుబడి సాయం అందుతుందని ఆశపడ్డారు. అయినా ప్రభుత్వం ఇవ్వలేదు. ఈ ఏడాది జనవరిలో ప్రజా పాలన నిర్వహించిన ప్రభుత్వం రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీల నుంచి వ్యక్తిగత దరఖాస్తుల్ని స్వీకరించింది. తొమ్మిది నెల్ల కావస్తున్నా ఇంత వరకు ఆ దరఖాస్తులకు అతీగతిలేదు. ప్రత్యేక వెబ్‌సైట్‌లో దరఖాస్తుల పూర్తి సమాచారాన్ని నమోదు చేసిన ప్రభుత్వం వాటి గురించి మళ్లీ పటించుకోలేదు. రెండు సీజన్లలో పంటల సాగు కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బ్యాంకుల్లో రుణమాఫీ కోసం బ్యాంకర్లు రైతులకు పంట రుణాలివ్వలేదు. దీంతో రైతులు ప్రయివేట్ అప్పులు చేసి నష్టపోయారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల సాగు చేసిన పంటలు దెబ్బతిన్నాయి. కొట్లాడంగ ఇటీవల పంట రుణాల్ని మాఫీ చేసినా అవి కూడా వంద శాతం కాకపోవడంతో రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారు. కనీసం ఎకరాలకు రూ.15 వేలైనా ఇస్తే తమకు కొంత ఊరటగా ఉంటుందని ఆశపడ్డ రైతులకు నిరాశ తప్పట్లేదు.

దసరాకు రైతు భరోసా వచ్చేనా..?

రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి. దసరా సందర్భంగా రైతులకు రూ.15 వేల పెట్టుబడి సాయం అందించాలని బావిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో 1.53 కోట్ల ఎకరాలకు రూ.11475 కోట్ల పెట్టుబడి సాయం అందించే అవకాశముందని చెబుతున్నారు. రైతులకు భరోసా కింద ఆర్థిక సాయం అందించడానికి పరిమితం చేస్తారా..? లేక కౌలు రైతులు, వ్యవసాయ కూలీలకూ ఇస్తారా అనేది స్పష్టతలేదు. కౌలు రైతులు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నారు. వాటి వివరాలను బట్టి స్థానికంగా కౌలు రైతుల్ని నిర్దారించి గుర్తించాల్సిన ప్రక్రియను ప్రభుత్వం చేపట్టలేదు. దీంతో దసరా వరకు కౌలు రైతులకు భరోసా అందడం కష్టమే అంటున్నారు. మరో పక్క వ్యవసాయ కూలీలకు కూడా ఏటా రూ.12 వేలు ఇస్తామన్నారు. కూలీల్ని గుర్తించే పని కూడా జరగలేదు. దీంతో కౌలు రైతులు, వ్యవసాయ కూలీలకు భరోసా అందని ద్రాక్షే అవుతుందనే ఆందోళన నెలకొంది.

అందరికీ భరోసా పథకం అమలు చేయాలి

: రాజయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి

ఇచ్చిన హామీ మేరకు రైతులకు, కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు కూడా రైతు భరోసా పథకం కింద ఆర్థిక సహాయం అందించాలి. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తుల్ని ఆధారం చేసుకుని లబ్దిదారుల్ని గుర్తించాలి. అందరికీ దసరా వరకు రైతు భరోసా అమలు చేయాలి. ప్రకృతి వైపరిత్యాల వల్ల ఇప్పటికే రైతులు నష్టపోయారు. ప్రభుత్వం పెట్టుబడి సాయం ఇస్తే వారికి కొంత ఊరట లబిస్తది.

గీతమ్‌లో నాడీ వ్యవస్థపై ఆధ్యాత్మికతపై వెబినార్

నవ తెలంగాణ-పటాన్‌చెరు



గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'నాడీ వ్యవస్థ యొక్క ఆధ్యాత్మికత: ఒత్తిడిని అధిగమించే రహస్య ఆయుధం' అనే అంశంపై గురువారం వెబినార్ నిర్వహించారు. పంజాబ్‌కు చెందిన ఎనర్జీ వెల్ నెస్ పర్సస్ కోచ్ లిప్పీ భల్లా, డాక్టర్ నవీన్ కుమార్ కొట్టాకిలు ఈ వెబినార్‌లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఒత్తిడిని అధిగమించడం, మానవులు, వ్యవహార సరళిపై నాడీ వ్యవస్థ ప్రభావాలపై వారు మార్గనిర్దేశనం చేశారు.నాడీ వ్యవస్థ చిక్కులను లోతుగా పరిశోధించడం, ఒత్తిడి ప్రతిస్పందనలు, పునరుద్ధరణ ప్రక్రియలు. రెండింటినీ ఎలా నియంత్రిస్తుందో పరిశీలించడం లక్ష్యంగా ఈ వెబినార్ సాగింది. ఇందులో పాల్గొన్నవారు నాడీ వ్యవస్థ రెండు ప్రధాన విభాగాల గురించి తెలుసుకున్నారు. మెదడు, వెన్నుపాముతో కూడిన కేంద్రీయ నాడీ వ్యవస్థ (సీఎన్ఎస్), దాని నుంచి సూచనలను అమలుచేసే, అసంకల్పిత శారీరక విధులను నియంత్రించే పరిధీయ నాడీ వ్యవస్థ (పీఎస్ఎస్) అయిన హృదయ స్పందన రేటు, జీర్ణక్రియ వంటి వాటిని గురించి తెలుసుకున్నారు.సానుభూతి నాడీ వ్యవస్థ (ఎస్ఎన్ఎస్), పారాసింపథెటిక్ నాడీ వ్యవస్థ (పీఎన్ఎస్) పాత్రలను లిప్పీ భల్లా నొక్కి చెబుతూ, ఎస్ఎన్ఎస్ 'పోరాడు లేదా పారిపో' ప్రతిస్పందనను ప్రేరేపిస్తుందని, పీ ఎన్ ఎస్ కోలుకోవడం, సమతుల్యాన్ని ప్రోత్సహిస్తూ 'విశ్రాంతి, జీర్ణం'ను సులభతరం చేస్తుందన్నారు. భావోద్వేగాలు, ఆహారం, ఆలోచనలు, భావాలు నాడీ వ్యవస్థను ఎలా క్లిష్టంగా ప్రభావితం చేస్తాయనే దానిపై లిప్పీ మరింత విశదీకరిస్తూ, 'మీ మనస్సు భావోద్వేగాలను సృ ష్టించడమే గాక శరీరం ఒత్తిడిని ఎలా నియంత్రిస్తుందనే విషయంలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.శ్వాస ప్రాముఖ్యత లిప్పీ వివరిస్తూ, దానిని భౌతిక శరీరాన్ని మాత్రమే కాకుండా మనస్సు, ఆత్మను కూడా నిలబెట్టే ప్రాణాధార శక్తిగా వర్ణించారు. మన శ్వాసను జాగ్రత్తగా చూసుకోవడం బాహ్య ఉద్దీపనలకు మన నాడీ వ్యవస్థ యొక్క ప్రతిచర్యలను గణనీయంగా ప్రభావితం చేస్తుందని ఆమె నొక్కి చెప్పారు. ఆహ్లాదకరమైన జీవితాన్ని గడపడం: కోసం ధ్యాన మనస్తత్వం, సానుకూల దృక్పథం, విశ్రాంతి పద్ధతులను నేర్చుకోవాలని ఆమె సలహా ఇచ్చారు. ఒత్తిడిని తగ్గించడం ద్వారా మనం మరింత ప్రశాంతంగా జీవించగలమంటూ వెబినార్ ను లిప్పీ భల్లా ముగించారు,గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ అతిథులను స్వాగతించగా, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ గటాడి శ్రీకాంత్ వందన సమర్పణ చేశారు.

చెరువులో పడి యువకుడి మృతి

నవతెలంగాణ-చౌటకూర్

చెరువులో పడి యువకుడు మృతి చెందాడు.చౌటకూర్ మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన చాకలి శంకర్ (19) బుధవారం బయటికి వెళ్లి రాత్రి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు స్నేహితులకు, బంధువులకు ఫోన్ చేసినా ఆచూకీ దొరకలేదు. గురువారం చెరువు కట్టపై బైకు,సెల్ ఫోన్ స్థానికులకు కనిపించడంతో వారి తల్లికి సమాచారం ఇచ్చారు. గ్రామస్తులు గజ ఈతగాలను రప్పించి చెరువులో గాలించగా శంకర్ మృతదేహం లభ్యమయింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పుల్కల్ ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు.

ఘనంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పటాన్‌చెరు



పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కేక్ కట్ చేసి, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్ మాట్లాడుతూ అనునిత్యం ప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నాయకులు నర్రా బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొల్కూరి నరసింహారెడ్డి, అఫ్జల్, వెంకటేష్, వినోద్, మోయిస్, రాజు, షకీల్, మానిక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులదే

- అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అందేలా చూడాలి
- అక్రమ ఎర్ర రాయి మైనింగ్ నిలిపివేయాలి
- ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండాపని చేయాలి
- జిల్లా అభివృద్ధి కోఆర్డినేషన్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎంపీలు సురేష్ శెట్కర్, రఘునందన్ రావు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల సంక్షేమం కోసం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, మెదక్ ఎంపీ రఘునందన్ రావులు అన్నారు. జిల్లా అభివృద్ధి కోఆర్డినేషన్ మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం చైర్మన్ జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి కో చైర్మన్ రఘునందన్ రావు, కన్వీనర్ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, సభ్యులు నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, సంగారెడ్డి , జహీరాబాద్ ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, కె.మాణిక్యరావులు హాజరయ్యారు. ఈ సందర్బంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో జిల్లాలో అమలవుతున్న వివిధ కార్యక్రమాల అమలు అభివృద్ధి కార్యక్రమాలకు పురోగతిపై పూర్తిస్థాయిలో చర్చించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా అభివృద్ధి కోసం విడుదల చేసిన నిధులతో అధికారులు బాధ్యతగా, సమన్వయంతో పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలన్నారు.

సంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి చెందేందుకు రాష్ట్రంలోనే ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు. బిహెచ్ఎల్ లింగంపల్లి నుంచి జహీరాబాద్ వరకు సంగారెడ్డి నుంచి నారాయణఖేడ్ వరకు జాతీయ రహదారి అనుకొని జిల్లా విస్తరించి ఉండటంతో భవిష్యత్తులో జిల్లా పారిశ్రామిక పరంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయన్నారు. జహీరాబాద్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన నిమ్జ్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ ఇండస్ట్రియల్ కారిడార్ కింద ఎంపిక చేసి నందున జహీరాబాద్, నారాయణఖేడ్ ప్రాంతాలు భవిష్యత్తులో పారిశ్రామిక పరంగా మరింత అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రుణమాఫీ పథకం కొన్ని చోట్ల సహకార సంఘాల సీఈఓ నిర్లక్ష్యం మూలంగా అర్హులైన రైతులకు రుణమాఫీ అందలేకుండా పోయిందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అందేలా చర్యలు చేపట్టాలని బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని చైర్మన్, కో చైర్మన్‌లు ఆదేశించారు. జహీరాబాద్ ప్రాంతంలో ఎర్రరాయి ఎలాంటి మైనింగ్ లేకుండా టన్నులకొద్దీ ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని ఎమ్మెల్యే మాణిక్యరావు దిశ కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే అనుమతులు లేకుండా లాటరైట్ (ఎర్ర రాయి) తవ్వకాలు జరిపే వారిపై చర్యలు తీసుకోవాలని ఎంపీ రఘునందన్ రావు కలెక్టర్‌కి సూచించారు. ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టే వారిపై కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వానికి ఆదాయం వచ్చే మార్గాలను అధికారులు అన్వేషించాలని ఎంపి సురేష్ షట్కర్ అధికారులకు సూచించారు అధికారులు ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ప్రజల కనీసం చేపట్టాల్సిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఎంపీ సురేష్ శెట్కర్ ఆదేశించారు. కో-ఆపరేటివ్ సొసైటీసు బ్యాంకర్స్ రూ.2 లక్షల లోపు లీస్టు వివరాలు అందించాలన్నారు. రైతుల రుణమాఫీ కోసంప్రభుత్వం దగ్గర 13 వేల కోట్లు సిద్ధం ఉన్నాయన్నారు. జహీరాబాద్ మండలం మల్చల్మ గ్రామంలో పాత పాఠశాల స్థానంలో కొత్త పాఠశాలకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలన్నారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంతంలోని మైనింగ్ ఏరియాలను గుర్తించి, పోలీస్ రెవెన్యూ విఆర్వోలు బృందంగా ఏర్పడి అక్రమ మైనింగ్‌లను అరికట్టాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాలలో ఎర్ర రాయి తవ్వకాలపై నిఘా ఉంచాలని అక్రమంగా మైనింగ్‌కు పాల్పడే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తహసిల్దార్లకు మైనింగ్ అధికారులకు కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు పబ్లిక్ టాయిలెట్లు వాటి వాటి స్థితిగతులు రిపోర్ట్ తయారు చేయాలన్నారు. మార్కెట్ల వద్ద పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని కమిషనర్లను జిల్లా కలెక్టర్ ఆదేశించార. నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్‌కి రన్నింగ్ వాటర్ సౌకర్యం కల్పించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ చేనేత ను ప్రోత్సహించడానికి పాఠశాలలకు సరఫరా చేసే దుస్తుల్ని యూనిఫాంల క్లాత్ ను చేనేత సహకార సంఘాల ద్వారా సరఫరా చేసి చేనేత కార్మికులకు పని ఇచ్చి ఆదుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో వందరోజుల పనులు కల్పించాలన్నారు. జాబ్ కార్డులు జారీలో అవకతవకలపై అధికారులు తనిఖీలు నిర్వహించాలన్నారు. రోజువారి కూలీ రూ.300లు వచ్చే విధంగా పని కల్పించాలన్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన అభివృద్ధి పనులు వెంటనే నిధులు విడుదల చేయాలని, ఉపాధి కూలీల బకాయిలు చెల్లించాలని కోరారు. సంగారెడ్డి స్టేడియంలో కేల్ ఇండియా పథకంలో భాగంగా అన్ని రకాల క్రీడలకు సంబంధించి కోచ్‌లను వెంటనే నియమించాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యా వాలంటరీ తొలగించడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మున్సిపల్ కమిషనర్లు కొత్త ఇంటి అనుమతులు ఇచ్చేటప్పుడు ప్రతి ఇంట్లో మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్ల వెంట స్తంభాల కింద చెట్లను నాటొద్దన్నారు రోడ్లకు ఇరువైపులా నిర్దిష్ట దూరంలో మొక్కలు నాటాలన్నారు. హెూమ్ సెట్ ప్లాంటేషన్, బండ్ ప్లాంటేషన్ కొనసాగించాలన్నారు. స్వచ్ భారత్ మిషన్‌లో భాగంగా అన్ని గ్రామాలలో డంపు యార్డులు ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపాలిటీలో స్వచ్ఛభారత్‌కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. స్వచ్ఛ భారత్‌పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు మున్సిపాలిటి వారు బేసిల్ సంస్థ తో సాలిడ్ వేస్ట్, తడి చెత్త పొడి చెత్తతో డీజిల్ తయారు చేస్తున్నారని, బేసిల్ సంస్థ తో సంప్రదించి సంగారెడ్డి జిల్లాలో ప్రయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్. ట్రైనింగ్ కలెక్టర్. మనోజ్ సంబంధిత శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా రంగం సమస్యలను పరిష్కరించాలి

- పెండింగ్ స్కాలర్షిప్‌లువిడుదల చేయాలి
- ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి అతిమెల మాణిక్


నవ తెలంగాణ-కొండాపూర్



విద్యా రంగం సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ స్కాలర్షిప్‌లువిడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి అతిమెల మాణిక్ డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కొండాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం కొండాపూర్ మండల కేంద్రంలో విద్యారంగం ఎదుర్కొంటున్న సవాళ్లు మన కర్తవ్యం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. మొదట సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి మాణిక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయకుండా, విద్యారంగాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పజేప్పేందుకు యత్నిస్తుందన్నారు. శాస్త్రీయమైన విద్యా విధానాన్ని అమలు చేయకుండా బిజెపి ప్రభుత్వం మతోన్మాద ఎజెండా విద్య కాషాయీకరణను ముందుకు తీసుకు వస్తున్న పరిస్థితి ఉందన్నారు. విద్యార్థులకు శాస్త్రీయమైన విద్యా విధానం అమలు కోసం దేశవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ పోరాటం కొనసాగిస్తుందన్నారు. నూతన జాతీయ విద్యా విధానం అమలు వల్ల విద్యారంగం నిర్వీర్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వ యూనివర్సిటీలు, కళాశాలలు, సంక్షేమ హాస్టల్స్ ప్రభుత్వ బడులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొటారి కమిషన్ ప్రకారం 30% బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు, పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలం చెందాయని విమర్శించారు. విద్యారంగం సంక్షేమం కోసం, నాణ్యమైన విద్య కోసం, విద్యా, ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం రానున్న రోజుల్లో విద్యార్థులు ఏకమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై తిరుగుబాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వాణి, అర్జున్, మండల నాయకులు నితిన్ కుమార్, శీను, రవి, కిరణ్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజం నిర్మిద్దాం

- పటాన్ చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి
- డ్రగ్స్ అమ్మేవారు, కొనే వారిపైన కఠిన చర్యలు
- డ్రగ్స్‌ను అరికట్టే బాధ్యత అందరిదీ
- మంజీరా విజ్ఞాన కేంద్రం ఫౌండర్ కే రాజయ్య, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్



నవ తెలంగాణ-పటాన్‌చెరు

ఎందరి జీవితాలను చిన్న భిన్నం చేస్తున్న డ్రగ్స్‌ను అరికట్టి డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని పటాన్‌చెరు డిఎస్పీ రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పటాన్‌చెరు పట్టణంలోని డాక్టర్ అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంవికె(మంజీరా విద్యాలయ కేంద్రం) ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన డ్రగ్స్ వ్యతిరేక సదస్సులో పటాన్ చెరు డిఎస్పి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులెవ్వరు కూడా డ్రగ్స్‌కు అలవాటు పడకూడదని, అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోకూడదని, సంఘవిద్రోహ శక్తులుగా మారకూడదని హితవు పలికారు. డ్రగ్స్ సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు అందజేయాలని ఆయన కోరారు. డ్రగ్స్ కొన్నా, అమ్మిన చట్టరీత్యా నేరమని ఉక్కు పాదం మోపుతామని ఆయన హెచ్చరించారు. మీ భావి భారత జీవితాలను నాశనం చేసుకోకూడదని విజ్ఞప్తి చేశారు. ఒక్కసారి డ్రగ్స్‌కు అలవాటు పడితే జీవితం నాశనమయ్యేదాకా వదలదన్నారు. మీ జీవితాలు, తల్లిదండ్రుల జీవితాలు అందరి జీవితాలు చిన్న భిన్నం అవుతాయనేది గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వం కూడా డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాటానికి ఎంతో కృషి చేస్తున్నట్లు, అందులో మీరు మీతో పాటు ప్రతి ఒక్కరూ డ్రగ్స్ రహిత సమాజం కోసం భాగస్వాములై డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సదస్సులో ఎంవికే ఫౌండర్ సభ్యులు కే రాజయ్య, కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఎం వి కే కన్వీనర్ అర్జున్ తదితరులు మాట్లాడుతూ డ్రగ్స్‌ను అరికట్టాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు, ఫ్రెండ్‌షిప్ చాలా ముఖ్యమైందని, మనం ఎవరితో ఫ్రెండ్షిప్ చేస్తున్నామో చాలా జాగ్రత్తగా చేయాలన్నారు. చెడువారితో అసలు స్నేహం చేయకూడదని, డ్రగ్సును అరకట్టే బాధ్యత తల్లిదండ్రులు, ప్రభుత్వం, పోలీసులు, సామాజిక సంస్థలపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అంబార్య నాయక్, ఏం వి కే సభ్యులు బాసిత్, సుదర్శన్ రెడ్డి, ఇమ్మానియేల్ బాబు సురేష్, కాలేజీ లెక్చరర్లు, ర్యాగింగ్ వ్యతిరేక కన్వీనర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యం అందరికీ అందించాలి

- విద్యార్థి ప్రగతికి బాటలు వేస్తున్న టీపీటీఎఫ్
- ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం

నవతెలంగాణ-గజ్వేల్

ప్రతి గ్రామానికి విద్య వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేయాల్సిన అవసరం ఉందని ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలో టీపీటీఎఫ్ ఆత్మీయ సమ్మేళనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రాథమిక విద్య నుంచి బలోపేతం చేయడంతో పాటు ప్రాథమిక వైద్యం కూడా అదే స్థాయిలో గ్రామీణ ప్రాంతంలో బలోపేతం చేస్తే ఆ గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయన్నారు. అంగన్వాడి కేంద్రాలను కూడా ప్రాథమిక పాఠశాలగా గుర్తించినందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల సీఎం దృష్టికి అనేక విద్యా రంగంలో నెలగొన్న సమస్యలను తీసుకపోగా సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎస్ఆర్‌ఐలు డిజిటల్ త్రీడీ ద్వారా ఆంగ్లం మాధ్యంపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత స్థాయి విద్యను ప్రతి ఒక్కరికి అందినప్పుడే ఆ ఉపాధ్యాయునికి గుర్తింపు ఉంటుందన్నారు. టీపీటీఎఫ్ ఉపాధ్యాయులు ఎక్కడ పని చేస్తారో ఆ పాఠశాలలో విద్య అభివృద్ధి జరుగుతుందని, క్రమశిక్షణ పట్టుదల అనేది ఉంటుందన్నారు. అన్ని అంశాలను విద్యార్థులకు బోధించే ఏకైక ఉపాధ్యాయ సంఘం టీపీటీఎఫ్ అని ఆయన పేర్కొన్నారు. ఒక సామాజిక బాధ్యతతో ఉపాధ్యాయ సంఘం పనిచేస్తుందని ఆయన చెప్పారు. గత ప్రభుత్వ పాలనలో పాఠశాలలో తీసుకునే నిర్ణయాలపై టీపీటీఎఫ్ వ్యతిరేకించిందని అలాంటి తప్పులు ప్రస్తుత ప్రభుత్వం చేయదన్నారు. ప్రజాస్వామ్య విలువలు గల ఉపాధ్యాయ సంఘం ఉండటం వల్ల అనేక గ్రామాల్లో విద్యాభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. విద్యారంగంలో క్రమంగా మార్పులు వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం సైతం పలు సూచనలు సలహాలు వింటుందన్నారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉండాలని ఆ గ్రామంలో ఉన్న విద్యార్థులు అదే పాఠశాల చదువుకోవాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకులు అశోక్ కుమార్, నాగిరెడ్డి, రవీందర్, కనకయ్య, తిరుపతి, ప్రకాష్ రావు, రాజులు, రామచంద్రం, నాగేందర్, రామస్వామి, తిరుపతి రెడ్డి, తాళ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ కోదండరాంకు ఘనంగా సన్మానం చేశారు.



ట్యాంకర్ ఢీకొని వ్యక్తి మృతి

నవ తెలంగాణ-పటాన్ చెరు



ట్యాంకర్ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బీడీఎల్ బానూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.సిర్గాపూర్ మండలం కడ్పల్ గ్రామానికి చెందిన రాములు (34) కుటుంబం ముత్తంగిలోని సాయి ప్రియ కాలని ఉంటూ వాచ్ మెన్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. గురువారం మండలంలోని పాశమైలారంలో ఒక కంపెనీలో ఇంటర్వ్యూ కోసం తన బైక్ పైన వెళ్ళి, తిరిగి అందాజ 11:40 గంటలకు ముత్తంగి వస్తుండగా మార్గ మధ్యలో పాశమైలారంలోని బిపిఎల్ చౌరస్తా వద్ద ఇంద్రకరణ్ నుంచి ఇస్నాపూర్ వైపు వెళ్ళే ట్యాంకర్ ఢీకొట్టింది. ట్యాంకర్ డ్రైవర్ అతి వేగంగా అజాగ్రత నిర్లక్ష్యంగా నడుపుతూ బైక్‌కి వెనకాల నుంచి ఢీకొట్టడంతో రాములు కిందపడి తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మృతుడి భార్య ప్రియాంక పిర్యాదు మేరకు మేరకు ఎస్సై వెంకట్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

భూసేకరణ ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ-న్యాల్‌కల్

రేజింతల్ గ్రామంలో నిమ్జ్ రైతుల భూ సేకరణ ప్రక్రియను అడిషనల్ కలెక్టర్ మాధురి ఆకస్మిక సందర్శించి పరిశీలించారు. నిమ్జ్ భూ సేకరణ కోసం ముఖ్య అవగాహన సదస్సు కల్పించారు. వారు మాట్లాడుతూ రేజింతల్‌లో ఇప్పటివరకు దాదాపు 300 ఎకరాలు భూసేకరణకు రైతులు కాన్సెంట్ ఇవ్వడం జరిగిందన్నారు. నిమ్జ్ కంపెనీలు వస్తే భూములు కోల్పోయే రైతులకు స్థానిక యువతీ యువకులకు ఈ ప్రాంతం ఉపాధి అవకాశాలు వస్తాయని రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు న్యాయం చేస్తామన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. భూ సేకరణకు రైతులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం రేజింతల్ సిద్ధి వినాయక ఆలయంలో అడిషనల్ కలెక్టర్ మాధురి భగవంతుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట నిమ్జ్ డిప్యూటీ కలెక్టర్ రవీందర్ రెడ్డి, అధికారులు డిప్యూటీ తహశీల్దార్ జనార్ధన్, సిబ్బంది గోకుల్, సురేఖ, స్థానిక నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సిరాజోద్దీన్, మల్ రెడ్డి, గ్రామ రైతులు ఉన్నారు

డ్రాఫ్ లీస్టులో తమ ఓటర్లను పరిశీలించుకోవాలి



నవతెలంగాణ-వట్ పల్లి

మండలంలోని గ్రామపంచాయతీ కార్యాల యాలలో డ్రాఫ్ లిస్టులను అందుబాటులో ఉంచడం జరిగిందని, గ్రామస్తులు ఓటును వార్డుల వారిగా ఉన్నది లేనిది పరిశీలించుకోవాలని ఇన్చార్జ్ ఎంపీడీవో తెలిపారు. గురువారం మండల అభివృద్ధి కార్యాలయంలో అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ వివక్ష పార్టీలో తోపాటు ప్రజా సంఘ నాయకులతో కలిపి డ్రాఫ్ లిస్టులో ఓటు వార్డుల పరిశీలనపై అవగాహన సదస్సును నిర్వహించారు. పార్టీలకతీతంగా తమ ఓట్లు తమకు సంబంధించిన వార్డులో ఉన్నవో లేవో పరిశీలించుకొని లేనట్లయితే తమకు సంబంధించిన వార్డులలో ఓట్లను చేర్చే విధంగా బిఎల్ఓ అధికారులను సంప్రదించి దరఖాస్తులను అందజేయాలన్నారు. మరో రెండు రోజుల్లో డ్రాఫ్ లిస్టులో ఓట్ల దరఖాస్తులు గడు ముగుస్తుందన్నారు. వచ్చే పంచాయతీ ఎన్నికల కోసం ఓటర్ జాబితాలను సిద్ధం చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

పాఠశాలల పనివేళలను శాస్త్రీయంగా నిర్వహించాలి

- టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర నాయకులు జ్ఞాన మంజరి, రమేష్, శ్యాం





నవతెలంగాణ-జహీరాబాద్/నారాయణఖేడ్ రూరల్

పాఠశాలల పని వేళలను శాస్త్రీయ పద్ధతిలో పొందుపరచాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్రకార్యదర్శి వై. జ్ఞాన మంజరి, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు పి రమేష్, ఎం శ్యామ్‌లు డిమాండ్ చేశారు. టిఎస్ యుటిఎఫ్-గురుకుల జేఏసీ దశల వారీ నిరసనలో భాగంగా జహీరాబాద్ మండలం బుచినెల్లి మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో, నారాయణఖేడ్‌లోని టీఎంఆర్ఎస్ బాలుర, బాలికల క్యాంపస్‌లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జ్‌తో గురువారం విధులకు హాజరై నిరసన తెలిపారు .ఈ సందర్భంగా నారాయణఖేడ్‌లో జ్ఞాన మంజరి, బుచినెల్లిలో పి రమేష్, ఎం శ్యామ్‌లు పాల్గొని మాట్లాడారు.గురుకుల పాఠశాలల పనివేళలు విద్యార్థుల మానసిక వికాసానికి తగిన విధంగా ఉండాలని, ఉపాధ్యాయులు వత్తిడి లేకుండా పనిచేసేటట్లు నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులపై మానసిక వత్తిడి, పౌష్టికాహారలోపం, శారీరక వ్యాయామం లోపం వివిధ మానసిక రుగ్మతలకు దారితీసి ఆత్మహత్యలకు కారణమౌతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అన్ని గురుకుల సొసైటీల్లో ఒకే పనివేళలను నిర్ణయిస్తూ జిఒ. నెం. 16ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పేరుతో ఉత్తర్వులు ఇచ్చారన్నారు. ఈ టైంటేబుల్ శాస్త్రీయంగా లేదని, విద్యార్థులపై వత్తిడి పెంచేదిగా ఉన్నదని, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుందని సర్వత్రా ఆందోళన వ్యక్తమౌతున్నదన్నారు. నూతన పనివేళలు సిబ్బందికి కష్టంగా మారిందన్నారు. పనివేళలు విద్యార్థులకు అనుగుణంగా సవరించాలని డిమాండ్ చేశారు. కొన్ని పాఠశాల్లో తరగతిగదులే వసతిగృహాలుగా ఉన్నాయి. స్టాఫ్ క్వార్టర్స్ లేవు. పాఠశాలలు ఊరికి దూరంగా, పట్టణాలకు శివారు ప్రాంతాల్లో ఉన్నాయి. స్థానికంగా వసతి లేనందున ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ సమీపంలోని పట్టణం/గ్రామంలో నివసిస్తూ రాకపోకలు సాగించాల్సి వస్తున్నదన్నారు. ఖాళీ సమయంలో కనీసం విశ్రాంతి తీసుకునే అవకాశం కూడా పాఠశాలలో లేదన్నారు. నైట్ స్టడీ తర్వాత 9.00 లకు ఇంటికి వెళ్ళాలంటే స్వంత వాహనం ఉంటే తప్ప వెళ్ళలేని పరిస్థితి. మహిళలకైతే రక్షణ, భద్రతాపరమైన సమస్యలు కూడా ఉన్నాయి. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకోవాలని, ఉపాధ్యాయులు సంతోషంగా ఉంటేనే విద్యార్థులకు సమర్ధవంతంగా బోధించగలరని ఆ మేరకు టైం టేబుల్‌ను సవరించాలని కోరారు. బుచినెల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రుబీనాలు, నారాయణఖేడ్‌లో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఖదీర్, మంజుల గురుకుల పాఠశాల ఉపాధ్యాయ బృందం, టీఎస్ యుటిఎఫ్ నారాయణ్ ఖెడ్ ప్రధాన కార్యదర్శి రాజు, జిల్లా కమిటీ సభ్యులు శశికళ, అనిత మండల నాయకులు పూతలా బాయి, పెంటమ్మ, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గీతా భూపాల్ రెడ్డి కళాశాల అభివృద్ధికి సహకారం

- అధ్యాపకులను సన్మానించిన నాయకులు



నవతెలంగాణ- రామచంద్రాపురం

రామచంద్రాపురం పట్టణంలోని గీతా భూపాల్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని మాజీ ప్రోటెం చైర్మన్ భూపాల్ రెడ్డి అన్నారు. కళాశాలలో పదవీ విరమణ, బదిలీపై వేళ్ళిన సిబ్బందికి గురువారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ప్రొటెం చైర్మన్ వి.భూపాల్ రెడ్డి హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగికి బదిలీ, పదవీ విరమణ సహజమన్నారు. అంకిత భావంతో పని చేసినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. రామచంద్రాపురంలోని ప్రతి పేద కుటుంబానికి చెందిన పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించాలని ఉద్దేశంతో ప్రభుత్వ కళాశాల మంజూరు చేయించి సొంత నిధులతో నిర్మించడం జరిగిందన్నారు. ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా గీత భూపాల్ రెడ్డి ప్రభుత్వ కళాశాల విద్యను బోధించడం జరుగుతుందన్నారు. కళాశాలలో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకు వస్తే వాటిని పరిష్కరిస్తారని తెలిపారు. అనంతరం బదిలీపై వేళ్ళిన ప్రిన్సిపల్ ఉమామహేశ్వర, నూతన ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి, అధ్యాపకులు జగదీష్, నరేందర్ రెడ్డి, సతీష్ కుమార్, దత్తు రామనాథం, రాజ్ కుమార్, మురళీధర్ రెడ్డి, శ్రీనివాసులు, లీలావతి, ప్రసున దేవి, ప్రవీణ్ కుమార్, ఆనంద్ కుమార్, బోధనేతర సిబ్బంది ఆరిఫ్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ తొంటా అంజయ్య, మాజీ గ్రంథాలయ డైరెక్టర్ కుమార్ గౌడ్, మయూరి కాలనీ అధ్యక్షులు మాధవ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, రామకృష్ణ, కుమార్, వెంకట్ రెడ్డి,వడ్డెర సంఘం నాయకులు డాక్టర్ లింగయ్య బిఆర్ఎస్వి కోఆర్డినేటర్ చిన్న, దిలీప్ సింగ్ , అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

22న సంగారెడ్డిలో ఎన్‌పిఆర్‌డి 3వ మహాసభలు

- విద్యా, ఉపాధి అవకాశాల కోసం పోరాటం



నవతెలంగాణ-జహీరాబాద్

వికలాంగుల హక్కుల సాధన కోసం పోరాడుతున్న ఎన్పిఆర్డి జిల్లా మూడవ మహాసభలను దిగ్విజయం చేయాలని సంఘం జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు కోనేటి నరసింహులు విజ్ఞప్తి చేశారు. గురువారం వికలాంగుల హక్కుల పరిరక్షణ, చట్టాల అమలు కోసం పోరాడుతున్న వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంగారెడ్డి జిల్లా 3వ మహాసభలు సెప్టెంబర్ 22న కేవల్ కిషన్ భవన్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. వికలాంగుల సంక్షేమం, అభివృద్ధి పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. పెన్షన్ తప్ప ఇతర ఎలాంటి పథకాలు వికలాంగులకు అందడం లేదన్నారు. విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్స్ అమలు కావడం లేదన్నారు. జిల్లాలో వేలాది ప్రయివేట్ పరిశ్రమలు ఉన్నా వికలాంగులకు ఉపాధి కల్పించడం లేదన్నారు. పరిశ్రమల కాలుష్యం వలన పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అనేక గ్రామాల్లో అనేక రకాల వైకల్యాలతో పిల్లలు పుడుతున్నారన్నారు. వికలాంగులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. వికలాంగులు ఎదురు కుంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుంది. మహాసభలకు ముఖ్య అతిథులుగా ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర కార్యదర్శి యం అడివయ్య, కేంద్ర కమిటీ సభ్యురాలు సాయమ్మ, జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ మాణిక్ హాజరవుతున్నారని తెలిపారు. కావున జిల్లాలోని వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

బ్యానర్ తొలగింపుపై కౌన్సిలర్ ఆగ్రహం



నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలో బ్యానర్ లొల్లి జరిగింది. మున్సిపల్ పరిధిలో ఉన్న అన్ని పార్టీల, అందరి నాయకుల బ్యానర్లు తొలిగించకుండా కేవలం తమ బ్యానర్లు తొలిగించడమేంటని మున్సిపల్ అధికారులపై బాలాజీ నగర్ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ పరిధిలో వినాయక చవితి సందర్భంగా అక్కడక్కడ వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ బ్యానర్లు ఏర్పాటు చేయడం జరిగింది. కాగా గురువారం ఉదయం గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన వినాయక చవితి శుభాకాంక్షలు బ్యానర్లను మాత్రమే మున్సిపల్ అధికారులు తొలిగించడం గమనార్హం. ఈ విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి మున్సిపల్ అధికారులకు అడుగుగా ఒకరి పై ఒకరు నెపం చెబుతున్నారు కానీ బ్యానర్లు ఎందుకు తొలిగించారు అనే విషయంపై సమాధానం ఇవ్వడం లేదని కౌన్సిలర్ ఆవేదన వ్యక్తం చేశారు. తీసిన బ్యానర్లు వెంటనే అమర్చకపోతే పెద్ద ఎత్తున ర్యాలీ చేయాల్సి వస్తుందని అధికారులను హెచ్చరించారు. వెంటనే స్పందించిన అధికారులు తీసిన బ్యానర్లు మళ్ళీ తిరిగి అమర్చుతామని తెలిపారు.

నిరుపేదలకు వివాహాలు జరిపించడం ఆదర్శనీయం

- మాజీ టీఎస్ ఐడీసీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్





నవతెలంగాణ-జహీరాబాద్

మిలాద్ ఉన్ నబీ పండగ మహమ్మద్ ప్రవక్త జన్మదిన రోజు నిరుపేద యువతి యువకులకు వివాహాలు జరిపించడం ఎంతో ఆదర్శమని టీఎస్ ఐడీసీ మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్ అన్నారు. గురువారం మిలాద్ ఉన్ నబీ వివాహాల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఈద్గా మైదానంలో నిర్వహించిన వివాహల శుభకార్యానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విధమైన కార్యక్రమాలు నిర్వహించడంతో ఎంతోమంది నిరుపేద యువతి యువకులు వివాహాలు చేసుకునే ఆస్కారం లభిస్తుందన్నారు. కీర్తిశేషుడు మహమ్మద్ అలీమ్ తన మిత్రుడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి అతి చిన్న వయసులోనే మృతి చెందడం బాధాకరమైన విషయమన్నారు. ఆయన సహచరులు వివాహాల పరంపరను కొనసాగించడం ఆదర్శప్రాయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించేందుకు తానెప్పుడు ముందుంటానన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ఉజ్వల్ రెడ్డిలు తమ అనుచరులతో వివాహ శుభకార్యాలకు హాజరై వధూవరులను ఆశీర్వదించి కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వివాహ కమిటీ అధ్యక్షులు గోరెమియా సికందర్ సభ్యులు మహమ్మద్ జాకీర్ జియా ఖాజీ ఆరిఫ్ గౌరీ జియాగోరి తదితరులు పాల్గొన్నారు.

125 మంది యువకుల రక్తదానం

మిలాద్ ఉన్ నబీ పండగ సందర్భంగా ప్రతి సంవత్సరం స్థానిక ఈద్గా మైదానం నందు 125 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కమ్యూనిటీ వైద్యశాల సుప్రీంనగర్ డాక్టర్ శ్రీధర్, డాక్టర్లు వెంకట్రావు, సిబ్బంది వాని, పర్వేజ్ ,బాల్రాజ్, మహమ్మద్ గౌస్, సహాయకులు అహ్మద్ సూర్య ప్రకాష పాల్గొన్నారు.

వెల్లివిరిసిన మత సామరస్యం

- మిలాద్ అన్-నబి పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు భారీ ర్యాలీ



నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం

బొల్లారంలో మత సామరస్యం వెల్లివిరిసింది. మిలాద్ అన్-నబి పండుగ సందర్భంగా బొల్లారం మున్సిపల్ పరిధిలో ముస్లిం సోదరులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లారం బీజేపీ పట్టణ అధ్యక్షులు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీలో పాల్గొన్న ముస్లిం సోదరులకు సీఐ గంగాధర్ జ్యూస్, మంచినీళ్ళ బాటిల్స్ పంపిణి చేసారు. ఈ సందర్భంగా బొల్లారం బీజేపీ టౌన్ ప్రెసిడెంట్ కేజెఆర్ ఆనంద్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ బీజేపీ అంటే ఏదో ఒక మతానికి సంబందించిన పార్టీ కాదు, అన్ని కులాలు, అన్ని మతాలతో కలిసిపోయే పార్టీ అన్నారు. కులాలు ఏదైనా మతాలు ఏవైనా భారత దేశంలో జీవించే ప్రతి ఒక్కరికి అండగా ఉంటూ ఎల్లప్పుడూ తోడుగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి సీనియర్ నాయకులు టీ.రవీందర్ రెడ్డి,రాఘవేంద్ర రెడ్డి, సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి టీ. మేఘన రెడ్డి,సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి డి. స్రవంతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి మోహిత్, పార్టీ కార్యకర్తలు, భారీ ఎత్తున ముస్లిం సోదరులు ఉన్నారు.

పోషణ మాసం.. ఆరోగ్య రక్షణే లక్ష్యం



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

మాతా, శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యంగా రాష్ట్ర సర్కారు ముందుకెళ్తోందని అంగన్వాడి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ టీచర్లు అన్నారు. అందులో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నారాయణాఖేడ్ మండలంలోని చప్టా కే సెక్టర్ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం, చిన్నారుల ఆరోగ్య పరిస్థితులపై అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది ప్రచారం నిర్వహిస్తున్నారు. వివిధ శాఖల సమన్వయంతో పోషకాహారంపై అవగాహన, చిన్నారులకు అన్నప్రాసన, సీమంతాలు, అక్షరాభ్యాసం, గర్భిణుల నమోదుతోపాటు పరీక్షలు, వైద్య శిబిరాల నిర్వహణ వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని అంగన్వాడీ టీచర్లు అధికారులు పేర్కొన్నారు.

ప్రశాంతంగా మిలాద్ ఉన్ నబి ఉత్సవ ర్యాలీ

- మత గురువులతో కలిసి ప్రారంభించిన మాజీ టీఎస్ ఐడిసి చైర్మన్ మహమ్మద్ తనివిర్





నవతెలంగాణ-జహీరాబాద్

మహమ్మద్ ప్రవక్త జన్మదినం మిలాద్ నబీన్ సందర్భంగా జహీరాబాద్ పట్టణంలో గురువారం నిర్వహించిన ర్యాలీ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 10 గంటలకు పట్టణంలోని ఈద్గా నందు మత గురువులు అజీజుద్దీన్ ఖాద్రీ , అప్సర్ ఖాదిరిలతో కలిసి మాజీ టీఎస్ ఐడిసి చైర్మన్ మహమ్మద్ తన్వీర్ ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించి మహమ్మద్ ప్రవక్త సూక్తులను చదువుతూ యువకులు భారీ సంఖ్యలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ నందు గుర్రాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, సిఐ శివలింగం, ఎస్సైలు కట్టుదిట్టమైన భద్రతా చర్యలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ఉజ్వల్ రెడ్డి, నాయకులు జమ్మిలోద్దీన్, బర్కత్, గోరెమియా సికందర్, జహంగీర్,, మోతీ రామ్, రాముల నేత, జియావుద్దీన్ ఖాజీ పాల్గొన్నారు.

నవతెలంగాణ-జోగిపేట

మిలాద్ ఉన్ నబి పండుగను పురస్కరించుకొని మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకను గురువారం జోగిపేట పట్టణంలో ముస్లింలు ర్యాలీని నిర్వహించారు. స్థానిక మదీనా మసీదు నుంచి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన వీధుల గుండా కొనసాగింది. ఈ సందర్భంగా ముస్లిం నాయకులు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ఆశీస్సులు కుటుంబాలపై ఎల్లవేళలా మెండుగా ఉండాలని, మహమ్మద్ ప్రవక్త బోధించిన సన్మార్గంలో మనందరం నడుచుకోవాలన్నారు. ప్రజలందరూ మహమ్మద్ ప్రవక్త దయతో సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు ఖలీల్, ఫైజల్, చోటు ఖాన్, ఇమ్రాన్ ఖాన్, సోహెల్ ఖాన్, కాలేద్, తదితరులు పాల్గొన్నారు.

క్రషర్ల బ్లాస్టింగ్‌కు పెచ్చులూడిన మాదారం అమరవీరుల స్థూపం



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల పరిధిలోని పంచాయతీ గ్రామమైన మాదారంలో గల తెలంగాణ అమరవీరుల స్థూపం పెచ్చులూడిపోయింది. స్థానిక కంకర క్రషర్ల పరిమితికి మించి అధిక సామర్థ్యంతో బ్లాస్టింగ్ చేయడం వల్ల అమరవీరుల స్థూపం గ్రానైట్ పడిపోయిందంటూ గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్, భగవాన్ సింగ్, దశరథ్, విజయ్ గౌడ్, గణేష్, సుదర్శన్, హరేందర్ గౌడ్, రమేష్, అనిల్, నర్సింగరావు, సంపత్ లతో కూడిన బృందం ప్రత్యేకంగా అమరవీరుల స్థూపాన్ని సందర్శించి పరిశీలించారు. విచ్చలవిడి బ్లాస్టింగ్లకు పాల్పడుతున్న కంకర క్రషర్లపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

త్రిష సహకారంతో కొడేకల్ ఎస్సీ కాలనీలో బోరు



నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కూతురు త్రిష సహకారంతో ఆందోల్ మండల పరిధిలోని కొడేకల్ గ్రామ పరిధిలోని ఎస్సీ కాలనీలో నూతనంగా బోరు మోటర్ పనులు ప్రారంభించి నీటి సౌకర్యం కల్పించారు. గురువారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ లు కె రాజేశ్వర్ గౌడ్, జి. శ్రీనివాస్ రెడ్డి, ఎలిషా, గ్రామ అధ్యక్షుడు పి వీరారెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం. మాణిక్యం, కే. మైపాల్ రెడ్డి, ఏ. వీరేశం, ఎం. సుధాకర్ కుమార్, లక్ష్మణ్ లు బోరు ప్రారంభించారు. దీంతో కాలనీకి చెందిన మహిళలు నీటిని పట్టుకొని వెళ్లారు. త్రిష దామోదర్ తమకు నీటి సౌకర్యం కల్పించినందుకు గ్రామస్తులు ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు.

కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-వట్పల్లి

మండలంలోని ఆయా గ్రామాలలో పెండ్లిండ్లు జరిపించిన తల్లిదండ్రులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రమేష్ జోష్షితో కలిసి తహశీల్దార్ శ్రీనివాసరావు, డిప్యూటీ తహసిల్దార్ షంబిరెడ్డిలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ జ్యోషి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో చేపట్టిన మాదిరిగానే కాంగ్రెస్ పార్టీ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను కొనసాగిస్తుందన్నారు. మండలం నుండి పూర్తిస్థాయిలో వందకు పైగా లబ్ధిదారుల ఫైళ్లను పై అధికారులకు పంపినప్పటికీ కేవలం 77 మందికి రావడం జరిగిందన్నారు, మిగతా వారికి కూడా త్వరలోనే మంజూరు చేయించి అందజేస్తామన్నారు. మంచినీళ్లు కూడా అందించకపోవడంతో లబ్ధిదారులు అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు,

మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరణీయం

- మున్సిపల్ యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి



నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం

మహమ్మద్ ప్రవక్త బోధనలు సర్వ మానవాళికి అనుచరనీయమని బొల్లారం మున్సిపల్ యువజన కాంగ్రెస్ నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలో ముస్లిం మైనార్టీ సోదరులతో కలిసి నిర్వహించిన శాంతి ర్యాలీ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచంలో శాంతి పూర్వక మానవ సమాజాన్ని నెలకొల్పేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన కారణజన్ముడు మహమ్మద్ ప్రవక్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఖలీల్, రబ్బాని, ఆరిఫ్, షాబాజ్, అస్లాం, అజామ్, అఫ్రోజ్, ఖాసీం, రఫీ, సద్దామ్, ఇంతియాజ్, అపు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల సవరణ వెంటనే చేయాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్

18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటర్ నమోదు చేసుకోవాలని ఎంపీడీవో రాజశేఖర్ తెలిపారు. ఆయా పార్టీల ప్రజా ప్రతినిధులకు ఎంపీడీవో రాజశేఖర్ సమావేశం నిర్వహించారు. పలువురు నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మల్లేష్‌లు మాట్లాడుతూ గ్రామాల్లో ఓటర్ లిస్ట్ సవరణ వెంటనే చేయాలని విన్నవించారు. సమావేశంలో నాయకులు ఓంకార్ , మల్లేష్ , జనార్ధన్ రెడ్డి, శాంత్ కుమార్ పాటిల్ , రాజేష్, రాము, మును పటేల్ , ఆయా సెక్రటరీలు ధనరాజ్ , చంద్రశేఖర్ , రవికుమార్ , పలువురు పాల్గొన్నారు.

నైపుణ్యాన్ని పెంపొందించేందుకే ఫోటో వీడియో గ్రాఫర్లకు శిక్షణ

- సంఘం అధ్యక్షులు కే రాజు





నవతెలంగాణ-జహీరాబాద్

ఫోటో వీడియో గ్రాఫర్లలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకే ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఫోటో వీడియో గ్రాఫర్ సంఘం అధ్యక్షులు కే రాజు తెలిపారు. గురువారం జహీరాబాద్ ఫోటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఫోటో వర్క్ షాప్ (అవగాహన సదస్సు) సంఘం తరఫున ఫోటోగ్రాఫర్లకు ఉచితంగా నిర్వహించారు. గోడెక్స్ వెడ్డింగ్ వర్క్ షాప్, కెనాన్ వర్క్ షాప్ వారి సౌజన్యంతో ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చశామని, ఫోటోగ్రాఫర్ పెద్ద సంఖ్యలో పాల్గొని శిక్షణ పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ కుటుంబ సమేతంగా పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.

ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

- ఖేడ్ మండల అధ్యక్ష కార్యదర్శులుగా రోహిత్, నిఖిల్

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ నారాయణఖేడ్ మండల కమిటీ గురువారం ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ దత్తు రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా నిఖిల్ మండల అధ్యక్షుడిగా రోహిత్ పలువురిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ భారత దేశంలోనే మొట్టమొదటిసారిగా స్థాపించబడిన విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని కొనియాడారు. భారత దేశ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం, విద్యారంగ సమస్యల పైన నిరంతరం పోరాటాలు చేస్తున్న సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సిహెచ్ అశోక్ సునీల్, అరుణ్ , చైతన్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ బాధితుడికి అందజేత

నవతెలంగాణ-మనూర్

తోర్నాల గ్రామానికి చెందిన ఉగ్గు పోలీస్ మల్లప్ప పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను పోలీసులు రికవరీ చేసి బాధితుడికి మనూర్ ఎస్ ఐ రాజశేఖర్ అందజేశారు. బాధితుడు పోలీసులకు ధన్యవాదములు తెలిపారు.

బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్



నవతెలంగాణ- రామచంద్రాపురం

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, ఆయన కుమారుడు బీఆర్ఎస్వి నాయకుడు చిన్నాని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. రైతు రుణమాఫీకై బీఆర్ఎస్ ఇచ్చిన పప్రజాభవన్ ముట్టడికి తరలివెళ్లకుండా పోలీసులు వారిని ముందస్తుగా అరెస్టు చేశారు.

జీఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారీ ప్లాంటేషన్



నవతెలంగాణ - తూప్రాన్

మండలంలోని అల్లాపూర్ టోల్ ప్లాజా వద్ద జీఎంఆర్ పోచన్ పల్లి కార్యాలయంలో భారీ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. జీఎంఆర్ పోచన్ పల్లి ఎక్స్ ప్రెస్ వేస్ లిమిటెడ్,జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్,రక్ష సిబ్బంది ఆధ్వర్యంలో భారీగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్ హెచ్ ఏఐ) మద్దతిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన ఎన్ హెచ్ ఏఐ అధికారులు పి.శివశంకర్ రీజినల్ ఆఫీసర్,ప్రాజెక్టు డైరెక్టర్ రంగారావు,ప్రాజెక్ట్ మేనేజర్ (టెక్నికల్) రంగారావు,మేనేజర్ (టెక్నికల్) శంకర్ గణేష్,ఓ అండ్ ఎం హెడ్,జీఎంఆర్ హజ్రత్ రెడ్డి,ఆర్.ఈ.ఎం.ఎస్.వీ. లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెట్ల తోటల పెంపకం పర్యావరణ స్థిరత్వం, సమాజ అభివృద్ధిని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సాయి కృష్ణారెడ్డి, ఇంజినీర్ ఎం.ఎస్ .వి, జీపిఈఎల్ రాక్ష, జీఎంఆర్ విఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

తప్పుల తడకగా ఓటర్ లిస్ట్ జాబితా



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజిరెడ్డి, అధ్యక్షతన గురువారం అన్ని పార్టీల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా ఓటర్ లిస్ట్ జాబితా సవరణ గూర్చి సమావేశంలో ప్రస్తావించడంతో ఓటర్ లిస్ట్ తప్పుల తడకగా మార్చారని. తప్పుగా ఉన్న ఓటర్ లిస్టును సరిచేయాలని ఎంపీడీవో రాజిరెడ్డి, దృష్టికి తీసుకెళ్లగా వెంటనే కార్యదర్శి, బీఎల్వోల సమావేశం నిర్వహించి ఓటర్ లిస్ట్ తప్పిదాలను సరి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,నరేష్ మహంకాళి,బాలా గౌడ్,నీలం బాబు,తదితరులు పాల్గొన్నారు.

కె వెంకట పూర్‌లో స్వచ్ఛత హి సేవ



నవతెలంగాణ-నిజాంపేట

స్వచ్ఛత హి సేవ 2024 లో భాగంగా మండల పరిధిలోని కె వెంకటాపూర్ గ్రామంలో ప్రత్యేక అధికారి నిజాంపేట్ తహశీల్దార్ ఎల్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో శ్రమదానం చేపట్టారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం కింద గ్యాస్ సబ్సిడీ లబ్ధి దారులకు కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వప్న, ఉపాధ్యాయులు పరమేశ్వర్, శ్రీకాంత్ రెడ్డి, ప్రణతి, పంచాయతీ కార్యదర్శి ప్రేమ, అంగన్వాడీ టీచర్లు అరుణ, యశోద,గ్రామ సంఘము అధ్యక్షురాలు శ్యామల, సిఏ కవిత, వివొ బి లావణ్య, ఎఫ్ ఏ కైలాష్, గ్రామస్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి

తహశీల్దార్ ఎస్.విజయలక్ష్మి



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని తహశీల్దార్ ఎస్.విజయలక్ష్మి తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలు, ఇతర సమస్యలపై, ప్రజల అవసరాల నిమిత్తం ఎలాంటి ఫిర్యాదులైన స్వీకరించి సామాజిక ప్రజలకు అందుబాటులో ఉండి పరిష్కారం చూపుతామన్నారు. ఒకవేళ మండలంలోని ప్రజావాణి కార్యక్రమంలో కానీ సమస్యలను వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో వెంటనే పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు రెవెన్యూ అధికారులు పాల్గొంటారని తహశీల్దార్ ఎస్.విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ప్రభుదాస్,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి



మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశానుసారం ప్రతి సోమవారం "ప్రజావాణి"లో ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ షేక్ కరీం విజ్ఞప్తి చేశారు. మండల పరిధి గ్రామాల ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవాలని, మండలానికి సంబంధించిన అన్ని శాఖల అధికారులు కార్యక్రమంలో అందుబాటులో ఉంటారని, తమ పరిధిలోని సమస్యలు త్వరితగతంగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళాల్సిన అవసరం లేదని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



భూ సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ సింధు రేణుక అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు భూసమస్యల పరిష్కారానికై సంబంధిత పత్రములతో దరఖాస్తులను ప్రతి సోమవారం తహశీల్దార్ కార్యాలయములో నిర్వహించే ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు వెళ్ళవలసిన అవసరం లేదని మండల కార్యాలయంలో దరఖాస్తు స్వీకరించబడతాయని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ నవీన్ కుమార్ తదితరులు, పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

- ఎంపీడీవో కె.శేషాద్రిలి



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కె.శేషాద్రి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఎన్నికల ఓటర్ల జాబితా తయారీ, ఓటర్ల జాబితా ప్రచురణ మొదలగు విషాయాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం సమావేశం నిర్వహించారు. అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు కార్యదర్శుల సమక్షంలో ఓటర్ల జాబితాపై సందేహాలను సలహాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాబుల్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు నర్సింలు గుప్తా,మహేష్ యాదవ్ గుమ్మడి జానీ, ఏపీవో సంతోష్ రెడ్డి ,ఎంపీఓ సతీష్, సీనియర్ అసిస్టెంట్ సుభాషిని, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై వినాయకుడి ఆశీస్సులు ఉండాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ



నవతెలంగాణ - తూప్రాన్

తూప్రాన్ ప్రజలపై ఎల్లవేళలా వినాయకుడి ఆశీస్సులు ఉండాలని తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ వినాయకుడికి బుధవారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తూప్రాన్ పురపాలక సంఘం పరిధిలో రాక్‌స్టార్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జనంలో పాల్గొని లడ్డూ వేలం పాటలో రూ.99 వేలకు మామిండ్ల జ్యోతి కృష్ణ లడ్డుని కైవసం చేసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వినాయకుడి చల్లటి దీవెనలు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు.

హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు పోతురాజు పల్లిలో శ్రీ హనుమాన్ యూత్ వినాయకుడి వద్ద కౌన్సిలర్ లావణ్య దుర్గారెడ్డి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం గురువారం చేపట్టారు. అనంతరం మున్సిపల్ మాజీ చైర్మన్ రవీందర్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాబుల్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ లావణ్య దుర్గారెడ్డిలు అర్చకులు వినయ్ సమక్షంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ యూత్ సభ్యులు అతిథులను కండువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ బొంది అరుణ వెంకట్ గౌడ్, వెంకట రాములు, బిఆర్ఎస్ నాయకులు బొంది మహేష్ గౌడ్,రాజు, హనుమాన్ యూత్ సభ్యులు శాంబయ్య, నర్సింలు, పర్శరాములు, జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, మిలీనియం యూత్ అధ్యక్షులు అమృత రావు, శ్రీనివాస్, ప్రదీప్,విశ్వకర్మ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుగుణాల నారాయణ చారి,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు అభయ హస్తం పత్రాలు



నవతెలంగాణ-నార్సింగి

మండల పరిధి నర్సంపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం అభయహస్తంలో భాగంగా ఇస్తున్న మహాలక్ష్మి పథకానికి సంబంధించిన లబ్ధిదారులకు పత్రాలను కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అభయహస్తం పథకం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు వందల కే యల్.పి.జి. సిలిండరును అందించాలనే లక్ష్యంతో మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తోందని, ఆ పత్రాలను గురువారం లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఎండీ అన్వర్, బోయిని ఎల్లం, ఊడత ఆంజనేయులు, శామర్తి నర్సింలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మెదక్ పోలీస్.. మీ పోలీస్

- జిల్లాలో ప్రశాంతంగా సాగిన వినాయక విగ్రహాల నిమజ్జనం
- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

జిల్లా పోలీస్ మీ పోలీసులని, జిల్లాలో ప్రశాంతంగా సాగిన వినాయక విగ్రహాల నిమజ్జనం కొనసాగిందని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. వారం రోజులుగా కంటి మీద కునుకు లేకుండా గణేష్ బందోబస్తులో పాల్గొన్న జిల్లా పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ. డి.ఉదయ్ కుమార్ రెడ్డి అభినందనలు తెలిపారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గణేష్ విగ్రహ ప్రతిష్ఠాపన, నిమజ్జనం,మిలాద్ ఉన్ నబీ పండుగల నిర్వాహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.7వ తేదీన ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వివిధ శాఖలు అయన విద్యుత్, మున్సిపల్, రెవిన్యూ శాఖలను సమన్వయం చేసుకుంటూ సమిష్టి కృషితో నిమజ్జనాన్ని ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందన్నారు. గణేష్ ఉత్సవాలు జరుగుతున్న సమయంలోనే 16 మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ఉత్సవ వేడుకల ర్యాలీలు కూడా నిర్వహించడం,దీనికి అన్ని మతాల ప్రజలు స్వచ్ఛందంగా సహకరించుకొని జయప్రదం చేయడం నిమజ్జనం కోసం ప్రత్యేకంగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని వేడుకలు ప్రశాంత వాతావరణంలో గణేష్ విగ్రహాల ప్రతీష్టాపన నిమజ్జనం మిలాద్ ఉన్ నబీ వేడుకలు అన్నింటికి గణేష్ మండలి లు మజీద్ కమిటీలు, విగ్రహ గణేష్ కమిటీలు అన్ని మతాల ప్రజలు, ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించడం అభినందనీయమన్నారు. వివిధ శాఖల అధికారులు సిబ్బంది ప్రత్యేకంగా రెవెన్యూ శాఖ గ్రామ పంచాయతి. మున్సిపాలటి, అబ్కారీ శాఖ ఫైర్ సర్వీస్ ఎన్.సి.సి గజ ఈతగాళ్లు అందరూ వారి సేవలను అందించడం జరిగిందన్నారు. పత్రిక ప్రతినిధులు ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా సిబ్బంది అందరూ కూడా సహకరించడం అభినందనీయమని, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే పండుగలను కూడా అన్ని మతాలవారు పరస్పరం సహకరించుకుంటూ నిర్వహించుకోవాలని కోరారు.

ఉపాధి హామీ పనులపై గ్రామస్థాయి సామాజిక తనిఖీ

- తహశీల్దార్ జ్ఞాన జ్యోతి



నవతెలంగాణ-వెల్దుర్తి

మాసాయిపేట మండల కేంద్రంలో గురువారం ఉపాధి హామీ పనులపై గ్రామస్థాయి సామాజిక తనిఖీ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి తహశీల్దార్ జ్ఞాన జ్యోతి డిఆర్‌పి నర్సింలు హాజరయ్యారు. ఉపాధి హామీ పనులలో అవకతవకలు జరిగితే సహించేది లేదన్నారు. వర్క్ ఆర్డర్ ఒకచోట పని ఒకచోట నిర్వహిస్తే సోషల్ ఆడిట్ నిర్వాణలో లోపాలు కనిపిస్తే డబ్బులు రికవరీ చేయడం జరుగుతుందన్నారు. ఉపాధి హామీ కూలీలకు నిర్ణయించిన పని దినాలను కల్పించాలని సూచించారు. ఏపీఓ రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మహిళకు మహిళే తోడుగా ఉండాలి

- ఏపీడి సరస్వతి



నవతెలంగాణ-కౌడిపల్లి

ప్రతి మహిళకు మహిళే తోడుగా ఉండాలని సరస్వతి పేర్కొన్నారు. గురువారం ఇందిరా క్రాంతి ఆధ్వర్యంలో 15వ వార్షికోత్సవ మహాసభలకు ఏపిడి సరస్వతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రతిజ్ఞ అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి ఏపిడి సరస్వతి, ఎస్బిఐ మేనేజర్ నరసయ్య సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలకు బ్యాంకు రుణాల ద్వారా గత కొన్ని సంవత్సరాల నుంచి ఒక్కొక్క సంఘానికి రూ.30 వేల నుంచి రూ.20 లక్షల వరకు బ్యాంకు రుణాలు అందిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాలు దినదిన అభివృద్ధి చెందుతూ తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లిస్తే బ్యాంకు అదనంగా కుట్టు మిషను డైరీలకు ముద్ర లోన్ ద్వారా ఐదు నుంచి పది లక్షల వరకు రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలను వారు దినదిన అభివృద్ధి చంది లక్షాధికారులు కావాలన్నదే లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి మహిళ ను కోటేశ్వరాలను చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు ఇంటిముందు ఖాళీ స్థలాలలో పెరటికోళ్లను పెంపకానికి త్వరలో కోళ్లను పంపిణీ చేస్తామని తెలిపారు. మహిళా శక్తి ద్వారా చిన్న సహకార రైతులకు స్పందించిన పంటను దళారుల పాలు కాకుండా స్వయంగా కొనుగోలు సెంటర్లో ఏర్పాటు చేసి వడ్లు కొనుక్కున్నామని తెలిపారు ప్రతి మహిళ మహిళా సంఘంలో చేర్పించే బాధ్యత ప్రతి మహిళలపై ఉందని తెలిపారు వార్షిక ప్రణాళిక సిద్ధం చేసి వచ్చే సంవత్సరంలో ఎన్ని రుణాలు ఇస్తారని ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు రామాయక సంఘాల మహిళలు క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించి తీసుకున్న రుణాలను చెల్లించే విధంగా తీర్మానాలు చేసుకోవాలని సూచించారు బ్యాంకు లింకేసు ద్వారా ఒక లక్ష రెండువేల 966 రూపాయల లాభం వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, తహశీల్దార్ అంజనేయులు, మహిళా సమైక్య అధ్యక్షురాలు మమత, శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ రజిత, ఏపిఎం సంగమేశ్వర్, కవిత, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ప్రభుత్వం చేయూతనివ్వాలి

- మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్



నవతెలంగాణ-చేగుంట

ప్రతి విద్యార్థికి క్రీడల వల్ల విజ్ఞానం, మనోల్లాసం, జ్ఞాపక శక్తితో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుందని జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్ అన్నారు. చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ జి ఎఫ్ మండల స్థాయి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్, మండల నోడల్ ఆఫీసర్ నీరజ, అయిత పరంజ్యోతిలు గెలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ క్రీడలో రాణించిన క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, విద్యార్థుల క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక, మానసిక ప్రశాంతత కలుగుతుందని, క్రీడల వలన అన్ని రకాల అభివృద్ధి జరుగుతుందన్నారు. మండల స్థాయి క్రీడలకు బహుమతులు అందజేసిన అయిత పరంజ్యోతిని అభినందించరు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్,పి డీలు శారద, శంకర్, మంజులత, వెంకటేష్, పీఈటీలు శంకర్, నరేష్, వనిత, గిరిజ, ఆదర్శ పాఠశాల , క్రీడా పాఠశాల ప్రిన్సిపాల్ లు చంద్రకళ, సుమతి ఉపాధ్యాయులు రావుల వెంకటేష్, మనోహర్ రావు, విఠల్ రెడ్డి, నర్సింగరావు, పాల్గొన్నారు.

రెండు రోజుల పాటు ఆటల పోటీలు


- ప్రథమ ద్వితీయ బహుమతులు ప్రధానం
- మండల విద్యాధికారి యాదగిరి



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఎస్‌జిఎఫ్ మండల్ లెవెల్ ఆటల పోటీలు రెండు రోజుల పాటు కొనసాగాయి. గురువారం ఆట పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాధికారి అరికల యాదగిరి బహుమతులు ప్రధానం చేశారు. ఈ ఆట పోటీలలో అండర్ 14 సంవత్సరం విద్యార్థుల్లో కబడ్డీ పోటీల్లో వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ బహుమతి, కుకునూరు గ్రామానికి చెందిన విద్యార్థులు రెండో బహుమతి, వాలీబాల్ జడ్పిహెచ్ఎస్ కుకునూరు ప్రథమ బహుమతి, జెడ్‌పిహెచ్ఎస్ మంగల్ పర్తి రెండో బహుమతి, ఖోఖోలో జెడ్పిహెచ్ఎస్ కుకునూర్ మొదటి బహుమతి, జెడ్పిహెచ్ఎస్ మంగళపర్తి రెండో బహుమతులు అందుకున్నారు. అండర్ 17 సంవత్సరం విద్యార్థులు కబడ్డీలో జెడ్ పి హెచ్ ఎస్ వెల్దుర్తి పాఠశాలకు చెందిన విద్యార్థులు మొదటి బహుమతి, కుకునూరు గ్రామానికి చెందిన హై స్కూల్ విద్యార్థులు రెండో బహుమతి, వాలీబాల్‌లో కుక్కునూరు హై స్కూల్‌కు చెందిన విద్యార్థులు మొదటి బహుమతి, వెల్దుర్తి హై స్కూల్‌కు చెందిన విద్యార్థులు రెండో బహుమతి గెలుచుకున్నారు. ఖోఖో కుకునూర్ హై స్కూల్‌కి చెందిన విద్యార్థులు మొదటి బహుమతి, బండ పోసాని పల్లి హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు రెండో బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఎంఈఓ యాదగిరి మాట్లాడారు. విద్యతోపాటు శరీరక పరిపక్వత మానసిక ఉల్లాసం కోసం ప్రతిరోజు గ్రౌండ్లో ఆడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ సీతారాం, పిడిలు శ్రీనివాస్, కుకునూర్ బండ పోచంపల్లి మంగల్‌పర్తి టీచర్లు పాల్గొన్నారు.

ముస్లిం కమిటీ హాల్ నిర్మాణం కోసం రూ.4 లక్షల ప్రొసీడింగ్



నవతెలంగాణ-నార్సింగి

ముస్లిం మైనారిటీ కమిటీ హాల్ నిర్మాణం కొరకు తాజా మాజీ జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి గురువారం నాలుగు లక్షల ప్రొసీడింగ్ కాపీని జామియా మస్జిద్ కమిటీ అధ్యక్షుడు ఎండి చాంద్ ఖురేషి కి అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణా రెడ్డి మాట్లాడుతూ తన పదవీ కాలంలో మండలంలో అన్ని కుల సంఘ భావణాల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేసానని తెలిపారు. ఇటీవల బీసీ సంఘాల భవన నిర్మాణానికి రూ.4 లక్షలు, గౌడ సంఘానికి రూ.3 లక్షల నిధుల మంజూరు కాపీలను అందజేసానని చెప్పారు. మైనారిటీ ల కొరకు జామియా మస్జిద్ ఆవరణలో కయూనిటి హాల్ నిర్మాణం కొరకు ఆగస్టు 23 లో ఎంపీ లాడ్స్ నిధులు రూ.10 లక్షలు మంజూరు చేయడం జరిగిందని, ఆ నిధులతో కమ్యూనిటీ భవన నిర్మాణం అసంపూర్తిగా ఉన్నందువల్ల మరో రూ.4 లక్షల నిధులు మంజూరు చేసి ప్రొసీడింగ్ కాపీలను అందజేసానని పేర్కొన్నారు. మైనారిటీ సోదరులకు ఇచ్చిన మాట ప్రకారం కమ్యూనిటీ హాల్ పూర్తిగా నిర్మాణం జరుగుతుందన్నారు. నిధుల మంజూరుకు సహకరించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, తాజా మాజీ జెడ్పీటీసీ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు నిధులు ఇచ్చిన కృష్ణా రెడ్డి కి కృతజ్ఞతా పూర్వకంగా జామియా మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్, ప్రధాన కార్యదర్శి రబ్బానీ, అకౌంటెంట్ సలీం షేక్, మాజీ వార్డు సభ్యులు ఎండి ఫరీద్, జమీర్, గణేష్, సొసైటీ చైర్మన్ శశిధర్ రెడ్డి, సీనియర్ నాయకుడు శ్రీపతి రావు, లాయఖ్, బాఖర్, ముజీబ్, వేణు, జాకీర్, బాబు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలి


- మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్



నవ తెలంగాణ-మెదక్ టౌన్

వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్ అన్నారు. పరిశుభ్రత కోసం ప్రతి వారానికి రెండు గంటల పాటు శ్రమదానం చేయాలని, తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ప్రతి వార్డులోకి వచ్చే మున్సిపల్ స్వచ్ఛ వాహనానికి అందించాలని, స్వచ్ఛతపై ప్రచారాన్ని నిర్వహించాలని, మెదక్ పట్టణాన్ని స్వచ్ఛతలో ముందు ఉంచాలని, పరిశుభ్రత కోసం పట్టణ ప్రజలందరూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగస్వాములై పట్టణాన్ని స్వచ్ఛ మెదక్‌గా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు. మెదక్ పట్టణంలో స్వచ్ఛత హి సేవా 2024 కార్యక్రమంలో భాగంగా కేజీబివి పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయడంతో పాటు విద్యార్థులతో శ్రమదానం కూడా చేయించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున్, హెల్త్ అసిస్టెంట్ మహేష్, మున్సిపల్ అధికారులు వార్డు ఆఫీసర్ దవులయ్య, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ వెంకటేష్, శానిటరీ జవాన్ శేఖర్, మున్సిపల్ సిబ్బంది, కేజీబీవీ స్కూల్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా పాలన కాదు ప్రజా కంఠక పరిపాలన



నవతెలంగాణ-తూప్రాన్

కాంగ్రెస్‌ది పప్రజాపాలన కాదని, పప్రజా కంఠక పరిపాలన అని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్‌లు ఆరోపించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి కొద్ది మందికి రుణమాఫీ చేసి, రైతులను అనేక రకాలుగా ఇబ్బంది పెడుతున్నారన్నారు. రైతుబంధు పేరుతో రైతు భరోసా ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వకుండా రైతులను మోసం చేసిందన్నారు. రైతులపై పూర్తిగా వివక్ష చూపుతూ, రైతులు ఉద్యమిస్తే, వారిని నిర్బంధిస్తున్నారన్నారు. రైతులతో ఇదే విధానం కొనసాగిస్తే రాష్ట్రస్థాయిలో రైతులు ప్రభుత్వంపై తిరగబడతారన్నారు. రాష్ట్ర ప్రజల మెప్పు పొందే విధంగా పరిపాలన కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.అరకొర రుణమాఫీ చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావును రాజీనామా చేయమని అడిగే అర్హత ప్రభుత్వానికి లేదన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టకుండా, తెలంగాణ ఉద్యమం ఏర్పాటులో భాగస్వామ్యం లేని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడం సరికాదన్నారు.

పంచాయతీ కార్యదర్శిని మార్చండి



నవతెలంగాణ- కౌడిపల్లి

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీ కార్యదర్శిని మార్చాలని కంచంపల్లి గ్రామస్తులు ఎంపీడీవో శ్రీనివాస్‌కు వినతి పత్రం అందించారు. గురువారం మండల పరిధిలోని కంచన్పల్లి గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి సాయి ప్రసాద్ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని తనను మార్చి వేరే కార్యదర్శిని మా గ్రామానికి వెయ్యాలని గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లూరు శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి శాఖయ్య, కారోబార్ శాఖయ్య గ్రామస్తులు పాపయ్య మొగులయ్య, కిష్టయ్య, బాల మల్లేశం, బిక్షం, పాల్గొన్నారు

నవతెలంగాణ
4
సిద్దిపేట
శుక్రవారం | 20 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలి



- జిల్లా పంచాయతీ అధికారి దేవికి దేవి

నవతెలంగాణ -నంగునూరు

ప్రతి చోట వాడే ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలని జిల్లా పంచాయతీ అధికారి, నంగునూరు మండల ప్రత్యేక అధికారి దేవికి దేవి పేర్కొన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం నంగునూరు గ్రామ పంచాయతీ పరిధిలో జిల్లా పంచాయతీ అధికారి,మండల స్పెషల్ ఆఫీసర్ దేవకి దేవి సందర్శించారు. గ్రామ పంచాయతీ సిబ్బంది(మల్టీ పర్పస్ వర్కర్)కి జీవిత బీమా పత్రాలు, యూనిఫాం, చేతులకు గ్లౌజులు అందజేసి, వైద్య పరీక్షలు చేయించారు.గ్రామపంచాయతీలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే ప్రమాదంను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.లక్ష్మప్ప, ఎంపీఓ సత్యనారాయణ, సూపరిండెంట్ ప్రభాకర్ రావు, ఎస్ బీఎం చెన్నా రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వి.చంద్రకళ, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-కొండపాక



కుకునూర్ పల్లి మండలంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీలను గురువారం అధికారులు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవాల్లో భాగంగా పాఠశాలలో జరిగే క్రీడా పోటీల సందర్భంగా గతంలో జెడా వందనం రోజు విద్యార్థులచే ప్రదర్శించిన అతి భారీ జెండాను పాఠశాల చుట్టూ ఉన్న ప్రహరీ గోడకు వేలాడదీశారు. ఇది గమనించిన గ్రామానికి చెందిన వ్యక్తి జాతీయ పతాకాన్ని పాఠశాలలోని గోడకు కొట్టడంతో జాతీయ జెండాకు అవమానం జరిగిందని భావించి జిల్లా కలెక్టర్ మను చౌదరికి ఫిర్యాదు చేశాడు. జాతీయ పథకానికి అవమానం జరిగిందని , జాతీయ జెండాను అవమానించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

అభ్యంతరాలుంటే తెలపండి

- ఎంపీడీవో భాస్కర శర్మ

నవతెలంగాణ -దుబ్బాక



ముసాయిదా ఓటర్ల జాబితాలో ఏవైనా సవరణలు, అభ్యంతరాలుంటే తెలపాలని, వాటి స్వీకరణకు ఈ నెల 21 వరకు అవకాశం ఉందని దుబ్బాక మండల అభివృద్ధి అధికారి వేలేటి భాస్కర శర్మ ఆల్ పార్టీల నాయకులతో అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన ఆల్ పార్టీ మీటింగ్‌లో గుర్తింపు పొందిన పార్టీల నాయకులతో ఎంపీడీవో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 13 న దుబ్బాక మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల వద్ద ఓటర్ల ముసాయిదా జాబితాను అతికించడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించిన తప్పుల సవరణ, అభ్యంతరాల స్వీకరణకు ఈ నెల 21 వరకు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు తెలపాలన్నారు. డీపీఓ స్థాయిలో ఈనెల 26 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని, ఈనెల 29న ఓటర్ల తుది జాబితాను ప్రచురిస్తామని ఎంపీడీవో భాస్కర శర్మ వెల్లడించారు. ఎంపీవో నరేందర్ రెడ్డి, కార్యాలయ సూపరిండెంట్ రమణ, సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీ.భాస్కర్, కాంగ్రెస్ దుబ్బాక మండల అధ్యక్షుడు కొంగర రవి, బీఆర్ఎస్ దుబ్బాక, అక్బర్ పేట భూంపల్లి మండలాల అధ్యక్షులు బాణాల శ్రీనివాస్, జీడిపల్లి రవి, మాజీ ఉపసర్పంచ్ పర్స దేవరాజ్, బీజేపీ దుబ్బాక, అక్బర్ పేట భూంపల్లి మండలాల అధ్యక్షులు అంబటి శివప్రసాద్ గౌడ్, అరిగె కృష్ణ ,బీఎస్పీ దుబ్బాక మండల బాధ్యుడు సుద్దాల రాజు, పలువురున్నారు.

5వ వార్డ్ లో స్వచ్ఛత హి సేవ

నవతెలంగాణ-సిద్దిపేట



5వ వార్డ్‌లో స్వచ్ఛత హి సేవ స్వచ్ఛతకి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని 5వ వార్డ్ కౌన్సిలర్ అన్నగోని వినోద్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత కుమార్ తెలిపారు. గురువారం వార్డులో ప్రజలకు డోర్ టూ డోర్ చెత్త కలెక్షన్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెత్తను కలెక్షన్ చేయడం గురించి, తడి, పొడి, హానికర చెత్తను ఏ విధంగా విడదీసి ఇవ్వాలి అని ప్రజలకి అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా దిలీప్, శానిటరీ ఇన్స్పెక్టర్ మాధవి, జవాన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి



- భీమ్ శేఖర్

నవతెలంగాణ -దుబ్బాక

మెదక్ జిల్లా కొంతాన్ పల్లిలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్ డిమాండ్ చేశారు. గురువారం దుబ్బాకలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికో,కులానికో నాయకుడు కాదని అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాల కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప నాయకుడని స్పష్టం చేశారు. ఇది ముమ్మాటికి దళిత వ్యతిరేకుల పనేనని, ఇలాంటి పిరికిపంద చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలను తీసుకోవాలని కోరారు.

నేటి నుంచి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలు

నవతెలంగాణ-రాయపోల్



రాయపోల్ మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడ పోటీలు శుక్రవారం, శనివారం రెండు రోజులు నిర్వహించబడతాయని మండల విద్యాధికారి నర్సమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాయపోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు 20 సెప్టెంబర్ 2024, 21 సెప్టెంబర్ 2024 రెండు రోజులపాటు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలు వాలీబాల్, ఖో- ఖో, కబడ్డీ నిర్వహించబడతాయి. ఈ పోటీలలో అండర్ -17, అండర్- 14 బాలబాలికలందరూ పాల్గొంటారని మండలంలో ఉన్నటువంటి ఉన్నత పాఠశాలల విద్యార్థులు అందరూ పాల్గొనేలా చూడాలని మండల విద్యాధికారి బండి నర్సమ్మ తెలిపారు

నవతెలంగాణ-మర్కూక్

మండల కేంద్రమైన మర్కుక్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ పెడరేషన్ ఆధ్వర్యంలో మర్కుక్ మండల స్థాయి ఖోఖో, కబడ్డీ ,వాలీబాల్ ,అండర్ 17, అండర్14 మండల సెలక్షన్ క్రీడాపోటీలను నిర్వహించ నున్నట్లు మండల విద్యాధికారి ఉదయభాస్కర్ రెడ్డి, మర్కుక్ కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటేశం శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గేమ్స్‌లో గెలుపొందిన విజేతలకు బహుమతులను దాత మర్కుక్ గ్రామానికి చెందిన మీసేవా నిర్వహకులు బబ్బూరి సతీష్ గౌడ్ ప్రధానం చేయనున్నట్లు తెలిపారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ



నవతెలంగాణ-చిన్నకోడూరు

తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగలు పడి రూ.63వేల నగదు, 1తులం బంగారం, 3తులాల వెండి దోచుకున్న ఘటన చిన్నకోడూరు మండ లం రాము నిపట్ల గ్రామం లో చోటుచేస ఎకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రామునిపట్ల గ్రామానికి చెందిన యాసరేణి లక్ష్మయ్య 3రోజుల క్రితం కూతురు వద్దకు కామారెడ్డి వెళ్లాడు. ఇంట్లో దొంగలు పడ్డారని ఫోన్ ద్వారా సమాచారం తెలుసుకున్న లక్ష్మయ్య హుటాహుటిన ఇంటికి వచ్చి చూసుకోగా బీరువాలో ఉన్న 63వేల నగదు, 1తులం బంగారం, 3తులాల వెండి దోచుకే ళ్ళారని స్థానిక చిన్నకోడూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

గణేష్ నిమజ్జనం ఊరేగింపులో అపశృతి

- ప్రమాదవశాత్తు చెట్టు పైనుంచి పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-కొండపాక

గణేష్ నిమజ్జనం ఊరేగింపులో అపశృతి చోటుచేసుకుంది. నృత్యం చేయడానికి కొమ్మల కోసం వేప చెట్టు ఎక్కి తెంపుతుండగా ప్రమాదవశాత్తు కిందపడడంతో తలకు తీవ్ర గాయాలయి వ్యక్తి మృతి చెందిన సంఘటన కొండపాకలో చోటుచేసుకుంది . వివరాల్లోకి వెళితే కొండపాకలో గణేష్ నిమజ్జనం కోసం ఊరేగింపు బుధవారం రాత్రి ప్రారంభమైంది. రాత్రి 11 గంటలకు శివాలయం వరకు చేరుకున్న ఊరేగింపు యువకులు డ్యాన్సులు చేస్తుండగా మంచాల నర్సింలు అనే వ్యక్తి డాన్స్ చేయడం కోసం కొమ్మలు తెంపడానికి వేపచెట్టు ఎక్కాడు ప్రమాదవశాత్తు కుమ్మ విరగడంతో కింద పడిపోయాడు. దాంతో ఆయన తలకు తీవ్ర గాయాలయ్యాయి. అర్ధరాత్రి సిద్దిపేట ప్రయివేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేసిన అనంతరం ప్రభ ుత్వ ఆసుపత్రికి తరలించారు. గురువారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుకునూరు పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నా రు.

ప్రమాదవశాత్తు ఇనుప కంచే పై పడి వ్యక్తి మృతి


నవతెలంగాణ-వర్గల్



ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి ఇనుప కంచేపై పడి మృతి చెందగా గురువారం ఉదయం గౌరారం పోలీసులు గుర్తించినట్లు ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా, చందుర్తి మండలం, మల్యాల గ్రామానికి చెందిన పొలాస లచ్చయ్య (55) చాలా ఏళ్ళుగా భార్య పిల్లలకు దూరంగా ఉంటూ గజ్వేల్ ప్రాంతంలో నివసిస్తున్నాడు. గజ్వేల్‌లో హోటల్లు, ఇతర ప్రదేశాల్లో దొరికినప్పుడు పని చేసుకుంటూ ఉన్నాడు. గురువారం ఉదయం వర్గల్ మండలం సింగయపల్లి గ్రామ శివారులోని రాజీవ్ రహదారి పక్కన అడవి ప్రాంతంలో ఓ వ్యక్తి పడిపోయి ఉండడం చుట్టుపక్క వారి సమాచారంతో గౌరవరం పోలీసులు అక్కడికి చేరుకొని పరిశీలించారు. ఇనుప కంచేపై పడడంతో ఆ వ్యక్తి మృతి చెందినట్లు ప్రాథమికంగా తెలిసిందని ఎస్సై చెప్పారు. అప్పటికి మృతుడి వివరాలు తెలియకపోవడంతో ఫోటోలను తీసి ఆయా మీడియా గ్రూపులలో పోస్ట్ చేయగా సాయంత్రం వరకు వివరాలు తెలిశాయని కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా ఇంకా ఫిర్యాదు అందలేదన్నారు. ఫిర్యాదు చేయగానే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై తెలిపారు.

మున్సిపాలిటీలో అరకోరా సిబ్బంది

- పని భారంతో ఇబ్బంది



నవతెలంగాణ-గజ్వేల్

మున్సిపాలిటీలో అనుకున్న స్థాయిలో సిబ్బంది లేకపోవడంతో ఉన్న సిబ్బందిపై పని భారం మోపుతున్నారు. గత ప్రభుత్వం మున్సిపాలిటీలో అధికారులను నియమించలేకపోయింది. రాష్ట్రం ఏర్పడినప్పటికీ ఆయా మున్సిపాలిటీ వివిధ పనుల విభాగంలో చాలా ఖాళీలు ఉన్నాయి. వీటిని భర్తీ చేయడంలో గత ప్రభుత్వం దృష్టి సారించలేకపోయింది. రాష్ట్రం ఏర్పడక ముందు ఏ సిబ్బంది అయితే ఉందో అదే సిబ్బందితో పనులు కొనసాగుతున్నాయి. ఆపైగా బదిలీలు కొంత ప్రభావం చూపాయి. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం మున్సిపల్‌లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ ఉన్నది. మున్సిపాలిటీలకు వెళ్లే ప్రజలకు వారికి సంబంధించిన శాఖ అధికారులు ఇతర మున్సిపాలిటీలో డిప్టేషన్ వెళ్లడం స్థానికంగా ఆయా మున్సిపాలిటీలో ప్రజలకు ఇబ్బందులు వస్తున్నాయి. కమిషనర్ స్థాయి అధికారులు కూడా ఇన్చార్జిగా పనిచేస్తున్నారు. ఇటీవల కాలం వరకు గజ్వేల్ మున్సిపల్ కమిషనర్ చేర్యాలకు ఇన్చార్జిగా పనిచేశారు. మరికొందరు అధికారులు హుస్నాబాద్‌కు ఇన్చార్జిగా వెళ్లి పని చేస్తున్నారు.

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో...

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో 72 మంది చేయవలసిన పనిని 36 మందితోనే చేయిస్తున్నారు. మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న గజ్వేల్ 2012లో మున్సిపాలిటీగా ఏర్పడింది. దీంతో ప్రజలకు జరగనున్న పనులు జాప్యంగా జరుగుతున్నాయి. మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ అధికారులు ఉన్నప్పటికీ సహాయక అధికారులు లేక పోయారు. దీంతో మున్సిపాలిటీలో నూతన వెంచర్లు, అనుమతులు ఇతర విషయాలపై పరిశీలన కష్టతరంగా మారింది. అంతేకాకుండా ఇండ్ల నిర్మాణానికి పరిశీలన చేయడం అనుమతులు ఇవ్వడం పని భారం పడుతుంది. మున్సిపాలిటీలో 20 వార్డులు ఉండగా 60 వేలకు పైగా జనాభా ఉన్నారు. ఉన్న సిబ్బందితోనే పరిపాలన మున్సిపాలిటీలో కొనసాగుతుంది. టౌన్ ప్లానింగ్ సహా అధికారులు అవసరం ఉండగా పోస్టింగ్లు ఖాళీగా ఉన్నాయి. అదేవిధంగా హెల్త్ అసిస్టెంట్లు అందుబాటులో లేక పోయారు. అసలే సీజన్ వ్యాధులు కాలంలో మున్సిపాలిటీలో హెల్త్ సిబ్బంది లేకపోవడం తలకు మించిన భారముగా మారింది. దీంతో సిబ్బంది కొరత తీవ్ర ప్రభావం చూపుతుంది.

దుబ్బాక మున్సిపాలిటీలో....

దుబ్బాక మున్సిపాలిటీలో సైతం ఇదే దుస్థితి నెలకొన్నది. మొత్తం 14 పోస్టులు మంజూరు ఉండగా 29 మంది అధికారులు మాత్రమే పనిచేస్తున్నారు. సీనియర్ అసిస్టెంట్, శానిటైరేటర్ ఇన్స్పెక్టర్, హెల్త్ అసిస్టెంట్ ప్రధాన పోస్టులు ఖాళీగా ఉండడంతో ఆరోగ్యపరంగా సేవలందించలేకపోతున్నారు. మున్సిపాలిటీలో 40 వేల జనాభా వరకు ఉండగా 21 వార్డులు ఉన్నాయి. అంటే ఒకటో వంతు కూడా సిబ్బంది లేక పోయారు. దీంతో పనులు చేయడం కష్టంగా మారిందని చెప్పాలి. ఉన్న సిబ్బందిపైనే భారము వేయడం వల్ల పనులు ముందు సాగడం లేదు.

చేర్యాల మున్సిపాలిటీలో....

చేర్యాల మున్సిపాలిటీలో సుమారు 30 వేల మంది జనాభా ఉండగా 12 వార్డు ఉన్నాయి. ఇక్కడ 10 మంది ఉండగా ఆరు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 82 మంది పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తున్నారు. ఇక్కడ ప్రణాళిక విభాగం అధికారి లేకపోవడం వల్ల అనుమతులు ఇవ్వడంలో కొంత జాప్యం జరుగుతుంది. శానిటైజర్ ఇన్స్పెక్టర్ లేకపోవడం వల్ల జవాను ఆధ్వర్యంలో పనులు ముందుకు సాగిస్తున్నారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ రేఖ పన్నుల వసూళ్ల ఆగుతూ సాగుతున్నాయి.

హుస్నాబాద్ మున్సిపాలిటీలో...

హుస్నాబాద్ మున్సిపాలిటీలో 30 వేల జనాభా ఉండగా కమిషనర్ సహా 62 పోస్టులు ఉండవలసిందిగా 32 ఖాళీగా ఉన్నాయి. కీలకమైన మేనేజర్ పోస్ట్ ఐదేళ్లుగా, అసిస్టెంట్ పోస్టు ఆరేండ్లుగా ఖాళీగా ఉంటున్నాయి. పట్టణ ప్రణాళిక అధికారులు డిప్యూటేషన్ పై పనిచేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారి పోస్టు ఖాళీగా ఉంది దీంతో అనుమతుల విషయంలో భవన నిర్మాణదారులు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు.

జిల్లా కేంద్రం సిద్దిపేటలో...

జిల్లా కేంద్రమైన సిద్దిపేటలో 43 వార్డులు ఉండగా సుమారు లక్ష 60 వేల జనాభా ఉంది. మున్సిపాలిటీలో రెగ్యులర్ ఉద్యోగుల లేక కొరుతా కనిపిస్తుంది. 208 మందికి గాను 78 మంది మాత్రమే పనిచేస్తున్నారు. మిగతా పోస్టులని ఖాళీగా ఉన్నాయి. కాంట్రాక్టు పద్ధతిలో చాలామంది ఈ మున్సిపాలిటీలో పనిచేస్తున్నారు. ఇటీవల మున్సిపాలిటీ నుంచి 10 మంది బదిలీపై వెళ్లగా ఆ స్థానాలు ఐదుగురు మాత్రమే పోస్టులు భర్తీ అయ్యాయి. పారిశుద్ధ్య విభాగంలో కొరత తీవ్రంగా ఉంది 76 మందికి 29 మాత్రమే పనిచేస్తున్నారు. ఏది ఏమైనా గత ప్రభుత్వం ఆయా మున్సిపాలిటీలో అధికారులను, సహాయ అధికారులను, సిబ్బందిని నియమించకపోవడంతో అన్ని మున్సిపాలిటీలో పనుల భారం ఉన్న సిబ్బందిపై పడుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి మున్సిపాలిటీలో భర్తీలు పూర్తి చేయాలని వివిధ విభాగాల్లో ప్రజలకు సేవలు అందించే అధికారులను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

సంఘటితంగా సమస్యలు పరిష్కరించుక్కుంటాం

- రిటైర్డ్ పోలీసు అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలీసు రాజులు



నవతెలంగాణ-సిద్దిపేట

తామంతా సంఘటితంగా ఏర్పడి సమస్యలు పరిష్కరించుకోవడానికి సంఘంగా ఏర్పాటు అయ్యామని రిటైర్డ్ పోలీసు అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు గుర్రప్పగారి రాజులు అన్నారు. గురువారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్న తమ సంఘం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. విశ్రాంత పోలీసు అధికారుల సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ రిటైర్డ్ అయిన తమకు అనేక సమస్యలు ఉన్నాయని, వాటి సాధన కోసం సంఘటితంగా పోరాటం చేస్తామన్నారు. సిద్దిపేటలో రిటైర్డ్ ఆఫీసర్స్ యూనియన్ గతంలోని ఏర్పాటు చేశామని, యూనియన్ కార్యాలయం నిర్మాణానికి గత ప్రభుత్వం సిద్దిపేటలో స్థలం కూడా కేటాయించిందని గుర్తు చేశారు. కొద్దిరోజుల్లో యూనియన్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని కార్యచరణ ప్రకటిస్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో రిటైర్డ్ పోలీసు అధికారుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి వీరారెడ్డి, ఉపాధ్యక్షులు ఎండి నసీరుద్దీన్, ఎస్. ఆంజనేయులు, జాయింట్ సెక్రటరీలు గౌస్ పాషా, రామారావు, కోశాధికారి కె. విశ్వనాథం, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు చరిత్రలో నిలిచిపోతాయి

- సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. గురువారం పట్టణంలోని 9వ వార్డులో ఆర్పీలతో కలిసి రూ.500లకే గ్యాస్ సిలిండర్ మంజూరు పత్రాలను కాలనీ ప్రజలకు అత్తు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏదైనా మాట ఇస్తే వెనక్కి తగ్గదని, ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలకు అందించినట్లు, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి చూపిస్తున్నామని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లాగా కార్యకర్తలకు అన్ని పథకాలు అందించలేదని, తామే ప్రజలకు అందజేస్తున్నాం అని అన్నారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అరులైన వారు అందరూ మళ్లీ అప్లై చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గాయాజుద్దీన్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడలకు ప్రోత్సాహం ఉండాలి

- ఉత్తమ క్రీడాకారులుగా రాణించాలి
- కుకునూరుపల్లిలో ఎస్‌జీఎఫ్ క్రీడలను ప్రారంభించిన డీఈఓ




నవతెలంగాణ-కొండపాక

చదువుతో పాటు ఆటలు కూడా అవసరమని ఆటలతో శారీరక మానసిక ఆరోగ్యం లభిస్తుందని సిద్దిపేట విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన కుకునూరు పల్లి ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం క్రీడా పోటీలను డీఈవో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటలకు ప్రాధాన్యం ఇవ్వాలని అందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా అవసరం అన్నారు. వ్యాయామం లేకపోతే మానసిక ఉల్లాసం శారీరక సమతుల్యత లోపిస్తుందన్నారు. ఊబకాయంతో బాధపడు తున్న వారు ఎంతో మంది విద్యార్థులు ఉన్నారని దానికి కారణం శారీరక శ్రమ ఆటలు లేకపోవడమేనన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని జిల్లాలో 59 మంది పీఈటీలు పీడీలుగా పదోన్నతి పొందారని వారంతా మరింత ఉత్సాహంతో పనిచేస్తూ క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. పీఎస్ఆర్ ట్రస్ట్ అధినేత పోల్కంపల్లి నరేందర్ క్రీడలకు సహకార అందించి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తయ్య మాట్లాడుతూ క్రీడలు మానసిక ఆనందాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. సమావేశానికి ముందు క్రీడాజ్యోతిని వెలిగించి పావురాలను ఎగరవేసి క్రీడాకారుల ను పరిచయం చేసి క్రీడలు ప్రారంభించాడు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రాజకుమార్, కొండపాక ఎం ఎస్ ఓ విఠల్, పీఎంఆర్ ట్రస్ట్ చైర్మెన్ నరేందర్ వ్యాయామ ఉపాధ్యాయులు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు నాయకులు రుషి, కిష్టారెడ్డి పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల పని వేళలను శాస్త్రీయంగా నిర్వహించాలి

- టీఎస్ యూటీఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు వలిహమ్మద్



నవతెలంగాణ-గజ్వేల్

గురుకుల పాఠశాలలో పనివేళలను శాస్త్రీయంగా నిర్వహించాలని టీఎస్ యూటీఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు వలిహమ్మద్ అన్నారు. గురువారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో మధ్యాహ్న భోజనం సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలల పని వేళలు విద్యార్థుల మానసిక వికాసానికి తగిన విధంగా ఉండాలని, ఉపాధ్యాయులు ఒత్తిడి లేకుండా పనిచేసేటట్లు నిర్ణయించాలని అన్నారు. విద్యార్థులపై మానసిక ఒత్తిడి, పోష్టికాహారం లోపం, శారీరక వ్యాయామం లోపం వివిధ మానసిక రుక్మతులకు దారితీసి ఆత్మహత్యలకు కారణం అవుతుందని ఆవేదన చెందారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అన్ని గురుకుల సొసైటీలు ఒకే పని వేళలను నిర్ణయిస్తూ జీవో నెంబర్ 16 ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. పాఠశాలల ప్రాంగణంలో వసతి గృహాలు లేనందున పని వేళలు సిబ్బందికి కూడా కష్టంగా మారిందన్నారు. భోజన సమయాలు కూడా బాగా లేవని పేర్కొంటున్నారు. అనంతరం టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గజ్వేల్ వెంకట్ కిరణ్ మాట్లాడుతూ అంతేకాకుండా అద్దె భవనంలో అరకొరా వసతులతో నిర్వహిస్తున్న భవనాల్లో అత్యధికంగా గురుకులాల నిర్వహణకు అనుకూలంగా లేవని కొన్ని చోట్ల పాఠశాల గదులే వసతి గృహాలుగా మారినట్లు చెప్పారు. స్థానికంగా వసతి లేకపోవడం వల్ల ఉపాధ్యాయులు సిబ్బంది రాకపోకలు సాగించవలసిన అవసరం వస్తుందన్నారు. మహిళా ఉపాధ్యాయులకు రక్షణ భద్రత పరమైన సమస్యలు వస్తాయని వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని టైం టేబుల్ సవరించాలని కోరుతున్నామన్నారు.

మద్దూరు ఏఈఓగా రాజు



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారిగా సాతల్లి రాజు, గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఏఈఓగా పనిచేసిన రాకేష్, కోహెడ మండలం శ్రీరాములపల్లి ఏఈఓగా బదిలీగా వెళ్లారు. ఈ సందర్భంగా ఏఈఓ రాజు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న తనను నేరుగా సంప్రదించాలని ఆయన కోరారు. పై అధికారుల ఆదేశాల మేరకు రైతులకు సేవలు అందిస్తారని తెలిపారు. అనంతరం మద్దూరు ఏవో రామకృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట ఏఈఓ అఖిల్ ఉన్నారు.

గజ్వేల్‌లో మల్లన్న సాగర్ గ్రామపంచాయతీలు విలీనం

- మున్సిపాలిటీలో పెరుగనున్న వార్డుల సంఖ్య



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ఉన్న ఆర్అండ్ఆర్ కాలనీ మల్లన్న సాగర్ పరిధిలో ఉన్న గ్రామాలను గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాల్టీలో విలీనం చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. బుధవారం సాయంత్రం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ జాబితా ఇతర కార్యక్రమాలపై ఎంపీడీవోలు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ఎన్నికలకు సిద్ధం చేస్తున్న నేపథ్యంలో గజ్వేల్ పట్టణంలో ఉన్న మల్లన్న సాగర్ పరిధిలో ఉన్న గ్రామ పంచాయతీలకు ఎలాంటి ఓటర్ జాబితాను ఇతర కార్యక్రమాలను నిర్వహించకుండా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో విలీనం చేస్తున్నట్లు జీవో జారీ చేసింది. ఇక నుంచి మున్సిపాలిటీలో కార్యకలాపాలు వచ్చే మున్సిపల్ ఎన్నికల నాటికి వార్డులను ఇక్కడ విభజించాలన్నారు

-గజ్వేల్ లో 35కు చేరునున్న వార్డులు.

ప్రస్తుతం గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో 20 వార్డులున్నాయి. 55 వేల జనాభా ఉంది. దాదాపు 32 వేల ఓటర్లున్నారు. ముంపు గ్రామాలను కలిపితే దాదాపు మరో 10 వార్డులు అదనంగా పెరిగి 30 వార్డులవుతాయి. పాత మున్సిపాలిటీలో 20 వార్డులు ఉండగా మరో అదనంగా 5 వార్డులు అయ్యే అవకాశం ఉంది. దీంతో 35 వరకు వార్డులు చేరే అవకాశం ఉంది.

మీ తల్లిదండ్రులకు మీరే అవగాహన కల్పించాలి

- మున్సిపల్ చైర్మెన్ అకుల రజిత



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

విద్యార్థులు మీ తల్లిదండ్రులకు ఇంటి వద్ద తడి చెత్త పొడి చెత్త, హానికరమైన చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించేలా అవగాహన కల్పించాలని మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మెన్ ఆధ్వర్యంలో స్వచ్ఛత ప్రతిజ్ఞ ఆకారంతో విద్యార్థులు మానవహారంగా నిలబడ్డారు. ఈ సందర్భంగా ఆకుల రజిత మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని, ప్లాస్టిక్ వాడడం వల్ల భూ కాలుష్యం పెరిగి పర్యావరణానికి హాని కలుగుతుందని వివరించారు. విద్యార్థులందరూ తమ బాధ్యతగా వారంలో రెండు గంటలపాటు శ్రమదాన కార్యక్రమం చేయాలని సూచించారు. పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దడానికి మీ వంతు కృషి చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, వైస్ చైర్ పర్సన్ అనిత , వార్డు కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ , స్కూల్ ప్రిన్సిపల్ వెంకటయ్య , వాసు దేవ రెడ్డి, మున్సిపల్ అధికారులు బాల ఏల్లం , శంకర్, ఈ ఈ రవికుమార్, వార్డు ఆఫీసర్ శారద, మెప్మా ఆర్పీలు, స్కూల్ విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి
- మినిమం పెన్షన్ రూ.9 వేలు చెల్లించాలి
- టీఏ పీఆర్‌పీఏ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ టి.సీతారాం



నవతెలంగాణ-చేర్యాల

విశ్రాంత ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీఏపీఆర్‌పీఏ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ టీ. సీతారాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేర్యాల మండల కేంద్రంలో గురువారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్(టీఏపీఆర్‌పీఏ) జిల్లా కన్వీనర్ బేజాడి బాల్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశానికి సంఘ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సీతారాం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కుటుంబ పెన్షనర్లకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యం అందించాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను ప్రకటించి ఏకకాలంలో బకాయిలను చెల్లించాలని, 40 శాతం ఫిట్మెంట్తో పీఆర్సీని ప్రకటించాలని కోరారు. ఈ కుబేర్లో పెండింగ్‌లో ఉన్న ఏరియర్స్‌ను సత్వరమే చెల్లించాలని, ఈపీఎస్, కోల్ మైన్ పెన్షనర్లకు మినిమం పెన్షన్ రూ.9 వేలు చెల్లించాలని, సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. టీఏపీఆర్‌పీఏ పెన్షనర్ జేఏసీలో అగ్రగామిగా ఉందని, 70ఏళ్ల నుంచి వచ్చే అడిషనల్ క్వాంటం పెన్షన్ సాధించుటలో సంఘం ముఖ్య భూమిక పోషించిందని తెలిపారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పాటుపడుతుందని పెన్షనర్లు తమ సంఘంలో చేరాలని పిలుపునిచ్చారు. అనంతరం చేర్యాల డివిజన్ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మంతెన అంజిరెడ్డి, ఉపాధ్యక్షులుగా జి.పాండురంగం, బి.అంజనీదేవి, పి. మహేంద్రం, ప్రధాన కార్యదర్శిగా కరెడ్ల రాజిరెడ్డి, కార్యదర్శులుగా బి.రామ్మూర్తి, రాపెల్లి సుదర్శనం, కోశాధికారిగా పుట్ట యాదయ్య కార్యవర్గ సభ్యులుగా జి.అశోక్ కొడిపల్లి పుష్పలత తదితరులు ఎన్నికయ్యారు. సమావేశానికి టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్ కుమార్ ఆహ్వానితులుగా పాల్గొన్నారు.

ప్రవక్త ప్రవచనాలు విశ్వశాంతికి మార్గదర్శకాలు

- ఘనంగా మిలాద్-ఉన్-నబి



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రవక్త ప్రవచనాలు విష్వశాంతికి మార్గదర్శాకాలని ఉలేమాలు పేర్కొన్నారు. మొహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని పస్బానే మిల్లత్ మిలాద్ సొసైటీ ఆధ్వర్యంలో సిద్దిపేటలో శాంతి ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని బస్టాండ్ వద్దగల ఫిర్దౌస్ మస్జీద్ నుంచి ప్రారంబమయిన ర్యాలి మెదక్ రోడ్డు గుండా మహాత్మాగాంధీ పార్క్ వద్ద నుంచి సాగుతూ ఇక్బాల్ మినార్ మీదుగా ముస్తాబద్ చౌరస్తా నుంచి తిరిగి ఈద్గా వద్ద ఉన్న దర్గాలో ప్రార్థన చేసేవరకు కొనసాగింది. ప్రార్థనల అనంతరం సొసైటీ , ముస్లిం మత పెద్దలు, ఇమామ్‌లు ఇక్బాల్ అశ్రఫీ, కరీం పటేల్ మాట్లాడుతూ మొహమ్మద్ ప్రవక్త కారణ జన్ముడని, ఆయన చూపిన బాటలో నడిస్తే జీవితం అంత సుఖ శాంతులతో నడుస్తున్నది అన్నారు. ఆయన మొత్తం మానవాళికి ఆదర్శప్రాయుడని కొనియాడారు. తల్లిదండ్రులను మీరు సేవిస్తే జీవితం సఫలమైనట్టేనాని తెలిపారన్నారు. అనంతరం సిద్దిపేట ఏసీపీ మధు, సీఐ లు లక్ష్మీ బాబు, ఉపేందర్, ప్రవీణ్ కుమార్ లు మాట్లాడుతూ ర్యాలీ శాంతియుతంగా నిర్వహించారని అభినందనలు తెలిపారు. అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు.

నేటి నుంచి ఉపాధి హామీ సామాజిక తనిఖీ




- దౌల్తాబాద్ ఎంపీడీవో వెంకటలక్ష్మి

నవతెలంగాణ-రాయపోల్

మహాత్మ గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం దౌల్తాబాద్ మండలానికి సంబంధించి 14 వ విడత సామాజిక తనిఖీ సంబంధించి తనిఖీ చేపట్టడం జరుగుతుందని దౌల్తాబాద్ ఎంపీడీవో వెంకటలక్ష్మి, ఎస్ఆర్పీ రవి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ బృందం అధికారులకు, ఉపాధి హామీ అధికారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 01 ఏప్రిల్ 2023 నుంచి 31 మార్చ్ 2024 వరకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో నిర్వహించిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ చేపట్టడం జరుగుతుందన్నారు. మొదటి విడత శుక్రవారం నుంచి దొమ్మాట, సూరంపల్లి, లింగరాజు పల్లి, గోవిందా పూర్, కోనాపూర్, మాచిన్ పల్లి, ముబారాస్ పూర్, గాజులపల్లి, ఇందుప్రియాల్, గొడుగుపల్లి, దీపాయంపల్లి, ఉప్పర పల్లి. 12 గ్రామాలలో సామాజిక తనిఖీ జరుగుతుందన్నారు. ఉపాధి హామీ కూలీలు వారు చేసిన పనిలో అవకతకులు జరిగిన, కూలీ డబ్బులు రాకపోయినా సామాజిక తనిఖీ బృందానికి తెలియజేయాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ కూలీలు సామాజిక తనిఖీ అధికారులకు సహకరించాలన్నారు. సుపారింటెంట్ జైపాల్ రెడ్డి, ఏపీవో రాజు, డీఆర్పీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సామాజిక తనిఖీ బృందం తదితరులు పాల్గొన్నారు.

నివాస ఆధారితంగా ఓటర్ లిస్ట్ క్రమబద్ధికరించాలి

- ఎంపీడీవోకు అఖిలపక్ష నాయకుల వినతి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



ఓటరు లిస్టులో నివాస ఆధారితంగా వార్డుల వారీ ఓటరు లిస్టు ను క్రమబద్ధీకరించాలని హుస్నాబాద్ ఎంపీడీవోకు గురువారం అఖిల పక్ష పార్టీ నాయకులు మండల పరిషత్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా వార్డులలో ఓటర్ల వారి జాబితాలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలన్నారు. కొత్త ఓటర్ల నమోదు చేయాలని కోరారు. అసెంబ్లీ ఎలక్షన్ల ఓటర్ల జాబితాకు అణుగుణంగా స్థానిక సంస్థల ఎన్నికలకు క్రమబద్ధీకరించాలని, ఏ ఒక్క ఓటరు డిలీట్ చేయవద్దని, ఏ చిన్న సమస్య ఉన్నా బీఎల్ఓల పొరపాట్లను సరిదిద్దాలని ఎంపీడీవోకు వివరించినట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగం మదన్ సుదన్ రెడ్డి, బహుజన సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎనగందుల శంకర్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బోయిన సదన్ కుమార్, బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు దుండ్ర రాంబాబు, తదితరులు పాల్గొన్నారు

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని మంత్రికి విన్నపం

నవతెలంగాణ-సిద్దిపేట



గతంలో ఎలక్షన్ మేనిఫెస్టోలో ప్రకటించిన రేషన్ డీలర్ల గౌరవ వేతనం, ఇతర సమస్యలు పరిష్కరించాలని బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి కోరినట్లు అఖిల తెలంగాణ రేషన్ డీలర్ల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు దొమ్మాటి రవీందర్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సచివాలయంలో బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ని అఖిల తెలంగాణ రేషన్ డీలర్ల సమైక్య రాష్ట్ర కార్యవర్గం డీలర్ల పలు సమస్యల పరిష్కార విషయమై, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని, ఇచ్చిన హామీలను సత్వరమే పరిష్కారం చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు మల్లికార్జున గౌడ్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ, రాష్ట్ర కోశాధికారి తాడూరి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దేశెట్టి తిరుపతి, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణులపల్లి చంద్రం, రాష్ట్ర అధికార ప్రతినిధి యూసుఫ్ అలీ, బాగయ్య, కార్యవర్గ సభ్యులు, పాల్గొన్నారు.

వీధి శునకాల నియంత్రణకు కుని ఆపరేషన్లు

నవతెలంగాణ-దుబ్బాక



దుబ్బాక మున్సిపల్ పరిధిలో వీధి శునకాల దాడుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగా వాటికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించేందుకు సిద్దిపేట లోని యానిమల్ వెల్ఫేర్ సొసైటీకి తరలించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్ తెలిపారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు అలాగే యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ల కోసం ఒక్కో శునకంపై రూ.1850లు ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. గురువారం దుబ్బాక పట్టణ కేంద్రంలో పలు ప్రాంతాల్లో ఉన్న 16 వీధి శునకాలను పట్టుకుని ప్రత్యేక వాహనంలో సిద్దిపేటలోని యానిమల్ వెల్ఫేర్ సొసైటీకి తరలించడం జరిగిందన్నారు. నాలుగు రోజుల చికిత్స అనంతరం తిరిగి ఆ శునకాలను దుబ్బాకలోని వీధుల్లో వదిలిపెడతామన్నారు.

పీజీ హాస్టల్స్‌లో మెస్ సౌకర్యం కల్పించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్

నవతెలంగాణ-సిద్దిపేట



జిల్లా కేంద్రంలో ఉన్న పీజీ బాయ్స్ , గర్ల్స్ హాస్టల్లో మెస్ సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ ప్రభుత్వాన్ని, ఉన్నత విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. గురువారం విద్యార్థులతో కలిసి వారి సమస్యలపై మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కేంద్రంగా ఉన్న పీజీ హాస్టల్స్‌లకు మెస్ సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బోజన సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మెస్ ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేణు, రవి, మహేష్, కృపాకర్, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-సిద్దిపేట



జిల్లావ్యాప్తంగా ఉన్న దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందించినట్లు దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం జిల్లా అధ్యక్షులు కెమ్మసారం అశోక్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రజావాణి సమయంలో దివ్యాంగుల కోసం వాలంటీర్లను ఏర్పాటు చేయాలని, సదరం సర్టిఫికెట్ల పర్సంటేజీలను పునర్ పరిశీలించాలని, ఇతర సమస్యల పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, సానుకూలంగా స్పందించారని తెలిపారు. అదేవిధంగా వివిధ పోలీస్ స్టేషన్లలో దివ్యాంగులకు ఎదురవుతున్న సమస్యలను సీపీ దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. ఆమె కూడా సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు అనిల్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

- ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్‌రావు

నవతెలంగాణ-కోహెడ



పట్టభద్రులు తమ ఓటును నమోదు చేసుకోవాలని ట్రస్మా రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్‌రావు అన్నారు. గురువారం ఆయన పట్టభద్రులను, ప్రయివేట్ పాఠశాల కరస్పాండెంట్లను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయాలంటే పట్టభద్రులంతా ఆన్‌లైన్‌లో తమ పేరు నమోదు చేసుకోవాలని కోరారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని అన్ని ప్రయివేట్ పాఠశాలలో ఆన్‌లైన్ నమోదు కేంద్రం ఉంటుందని పట్టబద్రులు తమకు అందుబాటులో ఉన్న ప్రయివేటు స్కూలుకు వెళ్లినట్లయితే ఉచితంగా వారి పేరు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చన్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించినట్లయితే పట్టభద్రుల తరఫున, ప్రయివేట్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల సమస్యలపై అసెంబ్లీలో కొట్లాడి పట్టభద్రులకు ఉపాధి అవకాశాలు, ప్రైవేటు టీచర్లకు ఉచిత ఆరోగ్య భీమా సదుపాయము కల్పించుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గంలోని వివిధ పాఠశాలల కరస్పాండెంట్‌లు, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ పాయిజాన్‌తో 16 మేకలు మృత్యువాత

నవతెలంగాణ-కోహెడ



మండలంలోని రాంచంద్రపూర్ గ్రామంలో బుధవారం రాత్రి ఫుడ్ పాయిజన్ కావడంతో 16 మేకలు మృత్యువాత పడిన సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన శాతవేణి మల్లయ్య గ్రామ శివారులోని పొలాలవద్ద ఎప్పటిలాగే గొర్రెలు మోపుతున్న క్రమంలో అక్కడే కుళ్ళిపోయిన మొక్కజొన్న బేండు, మక్కలు తిన్నాయి. దీంతో ఫుడ్ పాయిజాన్ చెంది 16 మేకలు మృతి చెందినట్లు పశువైద్యాధికారి శ్రావణ్ తెలిపారు. బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఆర్టీసీ బస్సుకు తప్పిన ప్రమాదం

నవతెలంగాణ- రాయపోల్



గజ్వేల్ -చేగుంట రోడ్డు మార్గంలో నడిచే ఆర్టీసీ బస్సుకు పెను ప్రమాదం తప్పింది. గురువారం సాయంత్రం గజ్వేల్ నుంచి చేగుంట వైపు వెళ్తున్న కాలేజీ విద్యార్థుల బస్సు ప్రమాదవశాత్తు రాయపోల్ మండలం రామారం గ్రామంలో నిర్మాణంలో ఉన్న రోడ్డుపై దిగబడింది. గొల్లపల్లి, రామారం, సయ్యద్ నగర్, ఇందుప్రియాల్ గ్రామాల విద్యార్థులు గజ్వేల్ కి వెళ్లి చదువుకోవడానికి గతంలో తిరిగే గజ్వేల్-చేగుంట బస్సు పునరుద్ధరించాలన కొద్దిరోజుల క్రితం ధర్నా నిర్వహించారు. విద్యార్థుల ధర్నాకు స్పందించిన పోలీస్ అధికారుల చొరవతో గజ్వేల్- ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ పవన్ శర్మ, తొగుట సీఐ షేక్ లతీఫ్ గజ్వేల్- చేగుంట రోడ్డు మార్గాన్ని పరిశీలించి సదర్ కాంట్రాక్టర్, గ్రామస్తులతో మాట్లాడి బస్సు నడపడానికి తాత్కాలిక ఏర్పాట్లు చేసి గజ్వేల్ -చేగుంట మార్గంలో నడిపే బస్సును పునరుద్ధరించారు. అయితే ఈ మార్గంలో ఒకే బస్సు తిరగడంతో గొల్లపల్లి వరకే సుమారు 100 మంది వరకు విద్యార్థులు ప్రయాణించడంతో బస్సులో పరిమితికి మించి ప్రయాణికులు ప్రయాణించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అదనంగా బస్సు నడపాలని ఆయా గ్రామాల విద్యార్థులు, తల్లిదండ్రులు ఆర్టీసీ అధికారులకు విన్నవించినప్పటికీ కేవలం ఒకే బస్సును నడపడంతో ఇలాంటి సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ఈ సమస్యకు పరిష్కారం కావాలంటే రోడ్డు నిర్మాణ పనులు కాంట్రాక్టులు సకాలంలో పనులు పూర్తి చేయాలని, అలాగే గొల్లపల్లి గ్రామం వరకు లేదా చేగుంట వరకు అదనపు బస్సులను నడపాలని గ్రామస్తులు, విద్యార్థులు కోరుతున్నారు. ప్రజా ప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించి విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు.

ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి డిమాండ్

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్




జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం ఎదుట గురువారం రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఆరోగ్యమిత్రల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీలో పనిచేస్తున్న ఆరోగ్య మిత్రులకు ఏజెన్సీ కాకుండా డైరెక్ట్‌గా ప్రభుత్వమే వారికి వేతనాలు చెల్లించాలని అలాగే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఈ సందర్భంగా వారు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఏఓకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కామిని గోపాలస్వామి మాట్లాడుతూ.. ఎంతో కాలంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా నేటి వరకు ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదు. ఆరోగ్య శాఖమంత్రి, ఆర్థిక శాఖమంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ, సిఇకు వినతి పత్రాలు ఇచ్చిన సందర్భంలో సానుకూలంగా స్పందించారు. ఆరోగ్యమిత్రలు కోరుకున్న విధంగా దేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ కేడర్‌గా మార్చి జీఓ నెం.60 ప్రకారం రూ.22,760 లు వేతనం చెల్లించాలని విజ్ఞప్తులు చేశారు. సీఈఓ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని హామీనిచ్చారు. కానీ సమస్య పరిష్కారం కాకుండా కాలయాపన జరగడంతో ఆగస్టు 6న సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగిందన్నారు. సమ్మె నోటీస్ ఇచ్చిన తర్వాత వివిధ రూపాల్లో ఉద్యోగులు ఆందోళన చేయడం జరిగింది తెలిపారు. తర్వాత వినతి పత్రాలు ఇచ్చి సమస్యను సానుకూలంగా పరిష్కారం చేయాలని కోరారు. విధులు నిర్వహిస్తూనే నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని నిరసనలు చేశారు.తేది: 2024 జూన్ 23న ఆరోగ్యశ్రీ ట్రస్ట్ భవనంలో సిఇఓ సమక్షంలో యూనియన్ ప్రతినిధులతో చర్చలు జరిగాయి అయిన సమస్య పరిష్కారం కాలేదు. ఆరోగ్యమిత్రలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. గత 6 మాసాలుగా ప్రభుత్వం చుట్టూ తిరిగినా ఫలితం కనిపించని పరిస్థితుల్లో అనివార్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యమిత్రలు సమ్మె చేయాలని నిర్ణయించుకున్న విషయాన్ని తెలియజేస్తున్నాం. ఆరోగ్యమిత్రల వారి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, యూనియన్ అధ్యక్షులు గౌరవరం స్వామి, ప్రధాన కార్యదర్శి గౌడ వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు తలారి మైపాల్, కోశాధికారి కోటిలింగం, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఓటమి విజయానికి నాంది పలకాలి

- ఎస్‌జీఎఫ్ క్రీడల బహుమతుల అందజేతలో ఎమ్మెల్యే
- లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-బెజ్జంకి



ఓటమి విజయానికి నాంది పలకాలని మనకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ విద్యార్థులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలో బాలుర ప్రభుత్వోన్నత పాఠశాల క్రీడా మైదానంలో బాలికల ఎస్‌జీఎఫ్ క్రీడల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హజరై క్రీడల్లో ప్రతిభ కనబరిచిన ఆదర్శ విద్యాలయం, బేగంపేట, బెజ్జంకి ప్రభుత్వోన్నత పాఠశాల విద్యార్థులకు మేడల్స్ అందజేసి షీల్డులను బహుమతిగా అందజేశారు.అంతకుముందు ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్మాణం పూర్తయిన మూత్రశా లల,బాలుర ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించారు. ఎంఈఓ పావని, మండలాధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, నాయకులు, అయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జీడబ్ల్యూసీ అధ్వర్యంలో సన్మానం..

రాష్ట్ర ప్రభుత్వం ఎన్ఆర్ఐ పాలసీ అమలుకు జీఓ జారీ చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ జీడబ్ల్యూసీ అధ్వర్యంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను శాలువ కప్పి సన్మానించారు. జీడబ్ల్యూసీ జిల్లాధ్యక్షుడు బుర్ర తిరుపతి, కర్రావుల సంజీవ్, వడ్లూరి రామచంద్రం, చిలిముల కిష్టయ్య, కర్రావుల తిరుపతి, కొర్వి కొంరయ్య, గొడుగు తిరుపతి హజరయ్యారు.

కమ్యూనిస్టు వీరుల రక్త తర్పనతో తెలంగాణ విలీనం

- రాజకీయం కోసం చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4వేల మంది కమ్యూనిస్టు వీరుల రక్త తర్పనతో తెలంగాణ విలీనం అయిందని ఆ పోరాట ఫలితంగానే పేదల చేతుల్లోకి భూములు వచ్చాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ అన్నారు. గురువారం తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవలో భాగంగా హుస్నాబాద్ పట్టణంలోనీ పోరాట యోధుడు అనభేరి ప్రభాకర్ రావు విగ్రహానికి సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాళ్ల బండి శశిధర్ మాట్లాడుతూ రాజకీయ అవసరాల కోసం చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీకి ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పాలని కోరారు. నేడు తెలంగాణ సమాజం అనుభవిస్తున్న స్వేచ్ఛ వాయువుల వెనుక వేలాది మంది కమ్యూనిస్టుల త్యాగం దాగి ఉందని, భూమికోసం, భుక్తి కోసం వెట్టి చాకిరీ నుంచి విముక్తి కోసం సాగిన మహెూన్నత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగిందని అన్నారు. ఈ పోరాటంలో దొడ్డి కొమరయ్య, అనుభవిరి ప్రభాకర్ రావు ,బీమిరెడ్డి నరసింహారెడ్డి ,షేక్ బందగి షోయబుల్లాఖాన్, రావి నారాయణరెడ్డి ,చిట్యాల ఐలమ్మ వంటి ఎందరో వీరులు పోరాటంలో పాల్గొనీ తమ జీవితాలను తెలంగాణ కోసం ధారపోశారని తెలిపారు. వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా మొదలైన ఈ ప్రతిఘటన ఉద్యమం క్రమంగా భూ పోరాటంగా మారిందని, దున్నేవాడికే భూమి దక్కాలని నినాదించిందన్నారు . నిజాం రాచరిక నిరంకుశ పాలన మీద తిరుగుబాటుగా మారి పెత్తందారులకు వ్యతిరేకంగా ఊర్లకు ఊర్లే ఏకమై ప్రజలు సంఘటితంగా పోరాడారని అన్నారు. 4వేల గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాన్ని ఏర్పాటు చేశారని, పది లక్షల ఎకరాల భూమిని రైతాంగానికి పంపిణీ చేశారని చెప్పారు. ప్రపంచ చరిత్రలో 5 ఏళ్ల పాటు సాగిన సుదీర్ఘ మహెూన్నత పోరాటం గురించి బీజేపీ వంటి మతోన్మాద పార్టీలు రెండు వర్గాల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించడం తగదని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఏమాత్రం సంబంధం లేని బీజేపీ తెలంగాణ గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు .రైతాంగ పోరాట దాటికి తట్టుకోలేక నిజాం రాజు చేతులెత్తి చేసిన సమయంలో పటేల్ సైన్యాలు రంగంలోకి దిగి సాయుధ పోరాటాన్ని అణిచివేశారని లేకపోతే నిజాం రాచరికం కుప్పకూలేదని అన్నారు. ఇది ముమ్మాటికి తెలంగాణ విలీన దినమే గాని విమోచన విద్రోహ దినం కానే కాదని అన్నారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలను బలపరిచి దున్నేవాడిదే భూమి అని నినదిస్తూ భూ పోరాటాలకు ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాలస్వామి, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్ , సీపీఐ(ఎం) మండల నాయకులు శివరాజ్ ,రాజు నాయక్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

- డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి
- ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు జంగపల్లి సాయిలు

నవతెలంగాణ-రాయపోల్




భారత రాజ్యాంగ నిర్మాత, బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జంగపల్లి సాయిలు అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండల కేంద్రం ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా శివంపేట మండలం కొంతాన్ పల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని అన్నారు.ఈ దేశంలో రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి రక్షణ లేకపోవడం సిగ్గుచేటన్నారు. అంబేద్కర్ విగ్రహాలను కూల్చివేస్తే మన మనుగడను మనమే ధ్వంసం చేసుకున్నట్లు అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. కొంతాన్ పల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించా లన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జోగు నర్సింలు, ప్రశాంత్, యేసు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

భారత రాజ్యాంగ నిర్మాత, బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహన్ని ధ్వంసం చేయటమంటేనే దళిత వ్యతిరేకుల పిరికిపంద చర్య తప్ప మరొకటి కాదన్నారు. అంబేద్కర్ ఒక కులానికో, మాతానికో నాయకుడు కాదు సమాజంలో ఉన్న అన్ని వర్గాల కొసం పనిచేసిన గొప్పనాయకుని విగ్రహన్ని కూల్చితే రెట్టింపు స్థాయిలో అయన బావాజాలం ప్రజల్లోకి వెళుతుందన్నారు. ప్రభుత్వ యంత్రాంగం నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలి. ఈ కార్యక్రమం దళిత నాయకులు చంద్రం పాల్గొన్నారు.

గెలుపు ఓటములు సహజం

- మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలు
- మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు




నవతెలంగాణ-సిద్దిపేట

ఆటలలో గెలుపు ఓటములు సహజమని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు అన్నారు. గురువారం సిద్దిపేట అర్బన్ మండల ఎస్‌జీఎఫ్ పోటీలను పట్టణంలోనే బాలుర ఉన్నత పాఠశాలలో ఎంఈఓ యాదవ రెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో బాగా ఆడి సిద్దిపేట జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు. ఆటలలో గెలుపోటములు సహజమని, ఓడిన వారు ఎవరు నిరుత్సాహానికి గురికావద్దని, మరింత కష్టపడి ఆడాలని అన్నారు. ఎంఈఓ యాదవ రెడ్డి మాట్లాడుతూ ఈ ఆటలు నాలుగు రోజులపాటు జరుగుతా యని, ఖో ఖో, వాలీబాల్, కబడ్డీ క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ గెలుపొందిన వారు జిల్లా స్థాయిలో ఆడతారు అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కాంగ్రెస్ నాయకులు ఎల్లం యాదవ్, పీడీ, పీఈటీలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- గజ్వేల్

స్థానిక ఎంఈఓ కార్యాలయంలో మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో స్థానిక ఎంఈఓ సునీత మాట్లాడుతూ ఈనెల 24, 25 తేదీల్లో గజ్వేల్ మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఈనెల 24న బాలికలకు, 25న బాలురులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలు నిర్వహిస్తామని ఆమె చెప్పారు. ఈ క్రీడలను సాయి జీడీఆర్ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. అండర్ 14, 17 విద్యార్థిని విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొనాలని ఆమె పేర్కొన్నారు. అండర్ 14 క్రీడల్లో పాల్గొనాలంటే 1-1-2011 తర్వాత జన్మించి ఉండాలని ఆమె చెప్పారు. అండర్ 17 క్రీడల్లో పాల్గొనాలంటే 1-1-2008 తర్వాత జన్మించి ఉండాలని ఆమె చెప్పారు. సర్టిఫికెట్లపై సంతకాలు కూడి ఉండాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు. క్రీడలలో పాల్గొనే వారు పాఠశాల బోనఫైడ్ పై ఫోటోతో రావాలన్నారు. వివరాలకు మండల ఎస్‌జీ ఎఫ్ సెక్రెటరీ నెంబర్ 9603783280 ను సంప్రదించాలన్నారు.

నవతెలంగాణ-తొగుట

గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలిసి మండల విద్యాధికారి యాదవ రెడ్డి ఎస్జీఎఫ్ ఆటల పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని అన్నారు. భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించినారు. మొదటి రోజు బాలికలకు జూనియర్ సీనియర్ విభాగంలో కబడ్డీ, వాలీ బాల్, ఖోఖో, పోటీలను నిర్వహించారు. పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ.ఉపేందర్, నరసయ్య, అంజి రెడ్డి, నయమ కౌసర్, పీఈటీలు,వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ పై నాయకులతో సమావేశాలు

- ఓటరు జాబితా తయారీకి సహకరించాలి
- స్థానిక ఎన్నికలకు సంపూర్ణంగా సహకరించండి
- ఓటర్ జాబిత రూపకల్పనకు సహకరించాలి
- ఓటర్ల జాబితాలో తప్పులు ఉంటే తెలపండి
- సమావేశాల్లో పలు మండలాల ఎంపీడీఓలు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని పార్టీల నాయకులు సంపూర్ణంగా సహకరించాలని హుస్నాబాద్ డీఎల్‌పీఓ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ లిస్ట్ పై రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుస్నాబాద్ మండలంలోని, వార్డులలో ఎలాంటి తప్పులు ఉన్న అభ్యంతరాలు చెప్పాలని తెలిపారు. వార్డుల వారీగా ఉన్న ఓటర్ లిస్టును గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద నోటీస్ బోర్డ్ పై పబ్లిష్ చేసి ఉంచామన్నారు. ఎవరైనా ఓటర్ ఇలాంటి సమస్యనైన ,అభ్యంతరాలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈనెల 28 ఫైనల్ లిస్టు పబ్లిష్ చేస్తామని తెలిపారు. మరోసారి గ్రామాలలో వార్డుల వారిగా తప్పులు లేకుండా చూసేలా చూస్తామని ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, డి ఎల్ పి ఓ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రమేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగం మధుసూదన్ రెడ్డి, బహుజన సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎనగందుల శంకర్ , ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బోయిన సదన్ కుమార్, బహుజన్ సమాజ్ పార్టీ హుస్నాబాద్ మండల అధ్యక్షుడు దుండ్ర రాంబాబు, చెంచల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-రాయపోల్

రాష్ట్ర ఎన్నికల కమిషన్, సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాయపోల్ మండల స్థాయిలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగిందని రాయపోల్ ఎంపీడీవో బాలయ్య అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రం ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండల వ్యాప్తంగా గ్రామాలలో వార్డుల ప్రకారం ముసాయిదా ఓటర్ జాబితాను గ్రామపంచాయతీ నోటీసు బోర్డులలో ప్రదర్శించడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీలు, గ్రామ ప్రజలు వారి వారి ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా పంచాయతీ కార్యదర్శులకు కానీ గ్రామ బీఎల్వోలకు కానీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటర్ జాబితా సవరణలకు సెప్టెంబర్ 21 వరకు గడువు ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని రాజకీయ పార్టీలు, మండల ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ మండల ఎంపీవో శ్రీనివాస్, బీజేపీ మండల అధ్యక్షులు రాజా గౌడ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు సత్యం, బీఆర్ఎస్ నాయకులు నవీన్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్ మండల

దౌల్తాబాద్ మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీల్లో వార్డుల వారిగా ముసాయిదా ఓటర్ లిస్ట్ నోటీసు బోర్డుపై ప్రదర్శించడం జరుగుతుందని రాజకీయ పార్టీలు గ్రామ ఓటర్లు అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని దౌల్తాబాద్ ఎంపీడీవో వెంకటలక్ష్మి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గ్రామాలలో వార్డుల ప్రకారం ముసాయిదా ఓటర్ జాబితాను గ్రామపంచాయతీ నోటీసు బోర్డులలో ప్రదర్శించడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీలు, గ్రామ ప్రజలు వారి వారి ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా పంచాయతీ కార్యదర్శులకు కానీ గ్రామ బీఎల్వోలకు కానీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటర్ జాబితా సవరణలకు సెప్టెంబర్ 21 వరకు గడువు ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని రాజకీయ పార్టీలు, మండల ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ మండల ఎంపీవో గఫర్ ఖాన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

గ్రామ పంచాయతీ ఓటరు జాబితా కు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేక అధికారి దేవికి దేవి సూచించారు. గురువారం నంగునూరు ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ బి.లక్ష్మప్ప అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజకీయ పార్టీల నాయకుల సలహాలు సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రాఫ్ట్ ఓటరు జాబితా ను రాజకీయ పార్టీలు పరిశీలించి ఈ నెల 21 వరకు సలహాలు, సూచనలు పంచాయతీ కార్యదర్శులకు, ఎంపీడీవో కార్యాలయంలో అందించాలని కోరారు. ఈ నెల 28న మరో సారి ఓటరు జాబితా తయారవుతుందన్నారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ప్రభాకర్ రావు, ఎంపీఓ సత్యనారాయణ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక

ఓటర్ల జాబితా పై ఏవైనా తప్పులు ఉంటే ఈనెల 21లోపు లిఖితపూర్వకంగా తెలియజేయాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు సూచించారు. కొండపాక సమీకృత కార్యాలయ భవనంలో గురువారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు విషయాలను ఎంపీడీఓ వివరించారు. కార్యక్రమంలో కొండపాక, కుకునూరుపల్లి మండలంలోని అన్ని పార్టీల అధ్యక్షులుపాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి వాసరి లింగారావు , బూర్గుల సురేందర్ రావు , బీజేపీ పార్టీ నుంచి నీల సత్యం , ఎనుముల సంపత్ రెడ్డి, సీపీఐ(ఎం) పార్టీ నుంచి అమ్ముల బాల నర్సయ్య , బీఆర్ఎస్ పార్టీ నుంచి నూనె కుమార్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా పై వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించినట్లు ఎంపీడీవో రామ్మోహన్ గురువారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో ఏవైనా చేర్పులు చేయుటకు ఈనెల 21వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. ఓటరు జాబితాలో ఏవైనా తప్పులు ఉంటే అధ్యక్ష కార్యదర్శులు గుర్తించి ఓటర్లకు తెలపాలని వారు దరఖాస్తు చేసుకుంటే వెంటనే సరి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, మద్దూరు, దూల్మిట్ట, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, బీఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, సీపీఐ మద్దూరు మండల కార్యదర్శి జంగిలి యాదగిరి, బీఎస్పీ మండల అధ్యక్షుడు ఉదయ్ కుమార్, ఫార్వర్డ్ బ్లాక్ మండల అధ్యక్షుడు పాకాల ఇసాక్, కాంగ్రెస్ నాయకులు రామడుగు బాలరాజు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని అయా గ్రామాల్లో ఓటర్ జాబిత రూపకల్పనకు సహకరించాలని ఎంపీడీఓ ప్రవీన్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యలయంలో మండలంలోని ఓటర్ జాబిత రూపకల్పనపై అయా రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీఓ ప్రవీన్ సమీక్ష సమావేశం నిర్వహించి అభిప్రాయాలు సేకరించారు. బీజేపీ, బీఆర్ఎస్, సీపీఐ(ఎం), సీపీఐ, బీఎస్పీ, బీఎస్పీ నాయకులు హజరయ్యారు.

నవతెలంగాణ-చేర్యాల

ఓటర్ జాబితాల రూపకల్పనకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ఇంచార్జి ఎంపీడీఓ మహబూబ్ అలీ అన్నారు. గురువారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మహబూబ్ అలీ మాట్లాడుతూ.. ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలపాలన్నారు. ఈ నెల 13న గ్రామ పంచాయతీల్లో ఓటరు జాబితా ప్రచురించడం జరిగిందన్నారు. 21వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారని తెలిపారు. 26న అభ్యంతరాలు, సూచనలను పరిగణలోనికి తీసుకొని 28న తుది జాబితాను ప్రకటిస్తామని చెప్పారు. ఒక కుటుంబ సభ్యులు ఒకే వార్డులో ఉండాలని, చేర్పులు మార్పులు ఉంటే పంచాయతీ కార్యదర్శులు, పై అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామాల్లో నివాసం లేనివారు, వివాహం చేసుకొని ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు, చనిపోయిన వారి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించేందుకు సహకరించాలని నాయకులను కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము రవి, సీపీఐ(ఎం)మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, సీపీఐ పార్టీ మండల కార్యదర్శి అందె అశోక్, బీజేపీ మండల అధ్యక్షుడు కాశెట్టి పాండు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, టీడీపీ మండల అధ్యక్షుడు ఒగ్గు రాజు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గజ్వేల్ సినిమా షూటింగ్‌లకు అనుకూలం

• ఎమ్మెల్సీ యాదవ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

సినిమా షూటింగ్‌లకు గజ్వేల్ అనుకూలంగా ఉందని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. గురువా రం గజ్వేల్ పట్టణంలోశ్రీ జగన్నాతా రేణుక క్రియేషన్స్ ప్రొడక్షన్ నెంబర్ వన్ రాజా మార్కండేయ సినిమా రీ షెడ్యూల్ షూటింగ్ ప్రారంభోత్సవ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం గజ్వేల్ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంలో తీర్చిదిద్దరితోపాటు పార్కులు ఇతర వాటిని ఏర్పాటు చేశారని సినిమా నిర్మాతలను ఈ ప్రాంతం ఆకర్షిస్తుందని ఆయన చెప్పారు. అనంతరం మాజీ డీసీసీ శ్రీధర్ రావు, మాజీ డైరెక్టర్ గోల్ సంతోష్, గంగిశెట్టి బిక్షపతిలు మాట్లాడుతూ నెంబర్ వన్ రాజా మార్కండేయ సినిమా రీ షెడ్యూల్ షూటింగ్ ఇక్కడ ప్రారంభించడం అభినందనీయమన్నారు. యువ దర్శకుడు, యువ నిర్మాతల సారధ్యంలో తీస్తున్నటువంటి సినిమా సూపర్ హిట్ కావాలని ఈ సినిమాలో అందరూ నూతన నటీ నటులకు అవకాశం కల్పించిన యూనిట్ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీనటులు, పాల్గొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయుడిని పరామర్శించిన డీఈవో



నవతెలంగాణ-సిద్దిపేట

పార్ట్ టైం పీఈటీగా ఇర్కోడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న లక్ష్మణ్‌కు ఇటీవల బైక్ యాక్సిడెంట్ జరిగి, మోకాలి ఆపరేషన్ జరగగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి గురువారం ఆయనను పరామర్శించారు. తోటి వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు, వివిధ సంఘ నాయకులు సహాయ సహకారాలు అందించి రూ.75వేల చెక్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం చాలా గొప్ప విషయమని, వ్యాయామ ఉపాధ్యాయుల ఐక్యత చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇలానే తోటి వారికి ఎప్పుడు సహాయపడాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ రామస్వామి , పేట టీఎస్ అధ్యక్షులు తోట సతీష్ , ప్రధాన కార్యదర్శి కదుర్ల హరికృష్ణ , తపస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, పీఆర్‌టీయూ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

మర్కుక్ తహసీల్దారును పరామర్శించిన

బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ తహసీల్దారు ఆరిఫా అరిఫా తల్లి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందింది. గురువారం బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ , మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్‌లుతమ్ముడి ఖమ్మం జిల్లా ,దోర్నకల్ మండల పరిధిలోని గార్ల గ్రామంలో ఆమెను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

తిప్పారం ఉన్నత పాఠశాలను సందర్శించిన డీఈఓ



నవతెలంగాణ-కొండపాక

కుకునూరు పల్లి మండలం తిప్పారం ఉన్నత పాఠశాలను సిద్దిపేట డీఈఓ శ్రీనివాసరెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యా ర్థుల సామర్థ్యా లను, రికార్డులను పరిశీలించారు. పాఠశాలకు వచ్చిన డీఈఓను ఉపాధ్యాయ బృందం సత్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజ్ బహదూర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాల్లో పాల్గొన్న మ్యాకల కనకయ్య ముదిరాజ్



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండలం పరిధిలోని చేబర్తి గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం రాత్రి వినాయకుని, మాజీ జెడ్పీటీసీ యెంబరి రామచంద్రం యాదవ్, బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ లు దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం కొండ గాలేష్ నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులు శమ్మని వెంకటేష్, భాస్కర్, ర్యాకం కనకయ్య తదితరులున్నారు.

లబ్ధిదారునికి సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేత



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం ఖానాపూర్ గ్రామానికి చెం దిన బండి మల్లేశం కుమా రుదు రీత్విక్ కుమార్ కు గత కొన్ని రోజుల క్రితం చెయ్యి కి శస్త్ర చికిత్స నిర్వహించారు. అందుకు గాను అతనికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.41 వేలు మంజూరు అయింది. ఆ చెక్కును గురువారం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, మండల పార్టీ అధ్యక్షుడు తప్పెట శంకర్ లు లబ్ధిదారునికి అందజేశారు. లబ్ధిదారుని కుటుంబసభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు గాండ్ల రమేశ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాగు శ్రీకాంత్ యాదవ్, పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేస్తున్న వారిని సస్పెండ్ చేయాలి





నవతెలంగాణ-చేర్యాల

కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేస్తున్న వ్యక్తులను వెంటనే సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ చేర్యాల మండల,పట్టణ అధ్యక్షులు కొమ్ము రవి,మంచాల చిరంజీవులు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో అనేక ఉన్నత పదవులు అనుభవించిన ఎరమల్ల సుధాకర్, వేమల్ల సత్యనారాయణ రెడ్డి, మాసాన్ పల్లి లింగాజీ అనే వ్యక్తులు పార్టీకి ద్రోహం చేస్తూ ప్రతిపక్ష నాయకులతో కుమ్మక్కై, ఇంటి దొంగ ప్రాణగండం లాగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో వేదికపై ఉన్న జనగామ నియోజకవర్గ ఇంచార్జి, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని కిందికి దిగాలని ఆ ముగ్గురు వ్యక్తులు అల్లర్లు సృష్టించి పార్టీకి చెడ్డ పేరు తీసుకొచ్చారని ఇలాంటి పార్టీ ద్రోహులను వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కోరారు. ఇటీవల చేర్యాల పట్టణ, మండల పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు ఏకగ్రీవంగా తీర్మానించి తీర్మానాన్ని అధిష్టానానికి అందజేశామని తెలిపారు. వెంటనే అధిష్టానం జోక్యం చేసుకొని క్రమశిక్షణ చర్యల కింద సస్పెండ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. పార్టీని, తమ నాయకుడు కొమ్మూరిని విమర్శించే వ్యక్తులకు తగిన బుద్ధి చెపుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పుర్మ ఆగం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి దాసరి శ్రీకాంత్, కౌన్సిలర్లు చెవిటి లింగం, ఆడెపు నరేందర్,పీఏసీఎస్ వైస్ చైర్మెన్ వెలగల శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిని వెంటనే సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షుడు మేక మల్లేశం కోరారు, ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జనగామ జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 17న కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ప్రజా పాలన దినోత్సవం లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య డీసీసీ అధ్యక్షులు నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప రెడ్డి ని వేదికపైకి ఆహ్వానించడంతో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి వేదికపైకి వెళ్లడంతో సభా వేదికపై ఏ ప్రోటోకాల్ ప్రకారం కూర్చున్నారని. కాంగ్రెస్ అసమ్మతి నేతలు అయినటువంటి వేమల్ల సత్యనారాయణ, ఎర్రమళ్ళ సుధాకర్, మాసంపల్లి లింగాజీ, ముగ్గురు కలిసి నానా రభస చేశారని ఆయన తెలిపారు. వ్యతిరేకించిన అసమతి నేతలపై వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, మద్దూరు మండల ప్రధాన కార్యదర్శి ఊట్ల శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి బూరుగు శంకర్ గౌడ్, మద్దూరు గ్రామ శాఖ అధ్యక్షుడు ఎఫ్ఎం షౌకత్ అలీ, పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ పై అనుచిత వాక్యాలు విడ్డూరం

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ బీజేపీ నాయకుల్లారా ఖబర్దార్ కాంగ్రెస్‌ను విమర్శిస్తే సహించేది లేదని గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ హెచ్చరించారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ దేశంలో నెలకొన్న దుస్థితిని రాహుల్ గాంధీ నిలదీస్తుండడంతో బీజేపీ జీర్ణించుకోలేకపోతోందని చెప్పారు. దేశ స్వాతంత్ర్యంతో ఎలాంటి సంబంధం లేని బీజేపీ కేవలం అధికారకాంక్షతో ప్రజలను రెచ్చగొడుతూ పబ్బం గడుపేసుకుంటుందని తెలిపారు. అప్పటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్‌తో బీజేపీకి ఎలాంటి సంబంధమే లేదని, కేవలం అధికారం కోసం ఆయన పేరును వాడుకుంటున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ పట్ల అనుచితంగా మాట్లాడిన బీజేపీ నేత తన్వీందర్ సింగ్, సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్న ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడంలో తప్పు లేదని అన్నారు. రాహుల్ గాంధీ హత్యకు కుట్ర పన్నుతున్న బీజేపీ తగిన మూల్యం చెల్లించుకుంటుందని, అయితే గజ్వేల్‌లో చోటామోటా నాయకులుగా బీ జే పీ నేతలు తమ స్థాయి మరిచి మాట్లాడుతున్నారు. మరోసారి కాంగ్రెస్ నాయకులపై పిచ్చిపిచ్చిగా మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సహించారని హెచ్చరి స్తున్నాం అన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై బీజేపీ అనుచిత వాక్యాలు విడ్డూరంగా ఉన్నాయని గజ్వేల్ మండల కాంగ్రెస్ నాయకులు గజ్వేల్ మహేష్ అన్నారు. గురువారం గజ్వేల్ లో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ పై ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఓర్వలేక పోతున్నా రన్నారు. విషం చిమ్మేలా మాట్లాడుతున్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే బీజేపీ నాయకులకు వెన్నులో వణుకు పుడుతుందన్నారు. ఒళ్ళు దగ్గర పెట్టుకొని ఆ పార్టీ నాయకులు మాట్లాడాలని ఆయన హెచ్చరించారు. కేంద్ర మంత్రులు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

వంద రోజుల్లోనే రూ.15 లక్షల కోట్లతో వివిధ అభివృద్ధి పనులు

-బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ధరం గురవారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

దేశంలో చేపడుతున్న ఆర్థిక సంస్కరణల విజయవంతంతో గొప్ప ఆర్థిక శక్తిగా ఎదుగుతున్నట్లు మూడోసారి అధికారం చేపట్టిన కేవలం 100 రోజుల్లోనే రూ.15 లక్షల కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గురువారెడ్డి అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగుల అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తూ ప్రగతి రథచక్రాలను పరుగులు పెట్టిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా 11లక్షల మంది మహిళలకు లక్పతి దివిస్, రూ. 2.5 లక్షల కోట్ల వ్యయంతో రైతులకు ఆర్థిక అభివృద్ధి, రూ.20వేల కోట్లతో కిసాన్ సమ్మాన్ పథకాలతోపాటు మేకింగ్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్కిల్ ఇండియాలకు ప్రాధాన్యతనిస్తూ దేశంలోని 65 శాతం యువత, నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. అంతేగాకుండా 8 రైల్వేస్టేషన్ల నిర్మాణం, వందే భారత్ రైల్లు ప్రారంభం, ఎయిర్ పోర్టులు, రోడ్లు, రైల్వేల అభ్యున్నతికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. రింగ్ రోడ్డు ఏర్పాటుతో ఉత్తర తెలంగాణ అభివృద్ధి సాధించనుండగా, రూ. 22 వేల కోట్లతో 8 పారిశ్రామిక వాడల ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు మాదాడి జశ్వంత్ రెడ్డి, వెంకటరమణ, ప్రముఖ న్యాయవాది రమణ, గజ్వేల్ పట్టణ పార్టీ అధ్యక్షులు మనోహర్ యాదవ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మీనయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



నవతెలంగాణ-బెజ్జంకి

అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామానికి చెందిన బేకు మీనయ్య కుటుంబాన్ని ఆర్థిక చేయూ తనందించి ప్రభుత్వం ఆదుకోవాలని ఆదివాసి దళితకుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కురుసెంగ వేణు డిమాండ్ చేశారు. గురువారం మృతుని కుటుంబ సభ్యులను వేణు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబం పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం ఎక్స్ గ్రేసియా అందించాలని వేణు విజ్ఞప్తి చేశారు. స్థానికులు హాజరయ్యారు.

గణేష్ యూత్ లడ్డు వేలం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామంలో బుధవారం రాత్రి అంబేద్కర్ కాలనీలో గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ దేవుని లడ్డు వేలం పాట వేయడం జరిగింది. ఇట్టి వేలం పాటలో చింతల పద్మ -వెంకటపతి (చందు) రూ.68,116కు లడ్డును కైవసం చేసుకున్నారు. ప్రతి యేటా ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తామని యూత్ సభ్యులు పేర్కొన్నారు.

గజ్వేల్‌లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో భాగంగా భారతదేశం గురించి అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద గజ్వేల్ మండలం అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వెంకటరమణ, జస్వంత్ రెడ్డి ,మండల పట్టణ అధ్యక్షులు అశోక్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు రామాలయ గణేశుని లడ్డు వేలం



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలోని రామాలయంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేశుని లడ్డు బుధవారం సాయంత్రం వేలంపాట వేశారు. రేబర్తి గ్రామానికి చెందిన యామగారి సందీప్, నవ్యశ్రీ లు రూ.21 వేల తో లడ్డు ను వేలంపాటలో దక్కించుకున్నారు, గురువారం ఆలయ అర్చకులు పానుగంటి తిరుపతయ్య, లడ్డుకు ప్రత్యేక పూజలు చేసి సందీప్ నవ్యశ్రీ దంపతులకు లడ్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో యామ గారి వెంకటేష్, బూరుగు నరసింహులు, బూరుగు రాజు, తదితరులు ఉన్నారు.

టీపీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక





నవ తెలంగాణ- గజ్వేల్

గురువారం టీపీటీఎఫ్ గజ్వేల్ మండల శాఖ ఎన్నికలను గజ్వేల్ జోన్ ఆఫీస్‌లో నిర్వహించడం జరిగింది. అధ్యక్షులుగా తాళ్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా గోక విద్యాసాగర్‌ను ఎన్నుకోవడం జరిగింది.ఎన్నికల పరిశీలకులుగా జోన్ కన్వీనర్ సుంచు నరేందర్ వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా మాజీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రం, రాష్ట్ర కౌన్సిలర్ రాజులు ,గజ్వేల్ మాజీ అధ్యక్షులు పాపి రెడ్డి మిగతా గౌరవ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, వేణు, శ్రీనివాస్, మంజుల, జ్యోతి, శ్రీనివాస్, మీనయ్య, పెంటయ్య, మల్లయ్య, ఎల్లయ్య నర్సిములు, కరుణాకర్, వరప్రసాద్, హఫీజ్, మోహన్ రావు, వేణు గోపాల్, రమేష్,సత్తయ్య తదితరులు హాజరు అయ్యారు. నూతన కమిటీ తీర్మానాలు చేశారు.

పండగ సాయన్న స్ఫూర్తితో ముందుకు వెళ్దాం

- మీరు ముందుండి నడిపించండి
- వచ్చే నెల 21న మహబూబాబాద్‌లో పండగ సాయన్న విగ్రహావిష్కరణ
- 25 వేల మందితో ముదిరాజ్‌ల సింహ గర్జన
- నీలం మధును ఆహ్వానించిన ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు,ప్రజాప్రతినిధులు



నవ తెలంగాణ-పటాన్ చెరు

పండగ సాయన్న స్ఫూర్తితో ముదిరాజులంతా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ముదిరాజుల ఐక్యత, రాజకీయ ఎదుగుదల కోసం కృషి చేస్తున్న నీలం మధు ఈ ఉద్యమాన్ని ముందుండి నడిపించాలని మహబూబాబాద్ జిల్లాలోని పాలకుర్తి, డోర్నకల్, మహబూబాబాద్ అసెంబ్లీ నియోజికవర్గాల ముదిరాజ్ సంఘం నాయకులు ప్రజా ప్రతినిధులు నీలం మధుకు విజ్ఞప్తి చేశారు. వచ్చేనెల 21న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పండగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంతో పాటు ఎన్టీఆర్ స్టేడియంలో 25 వేల మందితో ముదిరాజ్ సింహ గర్జన సభ ముఖ్యఅతిథిగా హాజరుకావాలని నీలం మధును మహబూబాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగ సాయన్న స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న సంకల్పంతో ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నీలం మధు ముందుండి నడిపించడంతో పాటు ముదిరాజుల రాజకీయ ఐక్యత, రాజకీయ అవకాశాల కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పండగ సాయన్న జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మొదలైన పండగ సాయన్న విగ్రహ ఏర్పాటుకు కొనసాగింపుగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు వివరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నీలం దుర్గేష్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు చిల్లా సహదేవ్,కాటా భాస్కర్, రంజిత్,కరుణాకర్, కొత్తూరు రమేష్,అలువాల సోమయ్య,పిట్టల ధనుంజయ్,ఎదరబోయిన సూరయ్య,దుండి వెంకటేశ్వర్లు, గుండా వెంకన్న, మల్లం యాకయ్య, సాదు రాములు,శీలం సత్యనారాయణ, గడ్డం ఉప్పలయ్య, అలువాల శ్రీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు.

అందోల్ మండలంలో ఆల్ పార్టీ మీటింగ్



నవతెలంగాణ-జోగిపేట

మండల ఎంపీపీ కార్యాలయంలో గురువారం అన్ని పార్టీల అధ్యక్షులతో ఎంపీడీవో రాజేష్ కుమార్ అధ్యక్షతన గ్రామపంచాయతీ ఎన్నికల వార్డు వారి ఓటరు జాబితా డ్రాఫ్టకి సంబంధించి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతి ఎన్నికలకు సంబంధించి ప్రచురించిన వార్డువారీగా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు సూచనలు సలహాలు తీసుకున్నారు. అనంతరం అన్ని గ్రామాలపంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి అన్ని గ్రామాలలో అభ్యంతరులు వచ్చిన వాటిని సరిచేసి, కుటుంబ సభ్యులలందరు ఒకే వార్డులో వచ్చే విధంగా చూసుకోవాలని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రములో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శివరాజ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మికాంత్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు శివచందర్‌లు పాల్గొన్నారు.

గర్భిణీలకు పోషణ్ అభియాన్‌పై సమావేశం



నవతెలంగాణ-న్యాల్ కల్

సెప్టెంబర్ మాసం పోషణ అభియాన్ మాసం గర్భిణీలు బాలింతలు పొలాల్లో పండిన ఆకుకూరలు మంచి ఆహారం తీసుకోవాలని సూపర్వైజర్ అనిత కుమారి అన్నారు. గురువారం మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపిఎం కుమార్, ఐసీడీసీ సూపర్వైజర్ రాధమ్మ అనిత కుమారి, అంగన్వాడీ ఆశ వర్కర్లకు డ్వాక్రా మహిళ గ్రూపులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ బాలింతలకు అంగన్వాడీలో ఒక పూట భోజనం ఉంటుంది. 3 నుంచి 6 సం.పిల్లలకు ప్రీ స్కూల్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా అంగన్వాడీలు ఆశ వర్కర్ డ్వాక్రా గ్రూపులు తదితరులు పాల్గొన్నారు .

ఏటీఎంల దొంగలను పట్టుకున్న తూప్రాన్ పోలీసులు



నవ తెలంగాణ - తూప్రాన్

తూప్రాన్ మండలంలోని ఇస్లాంపూర్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి వద్ద 9,600 రూపాయలను ఈనెల 11న ధాతర్ పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి వద్ద నుండి 45,000 నగదు రూపాయలు ఏటీఎం కార్డుల ద్వారా డబ్బులు పోగొట్టుకున్నారు. ఇద్దరు వ్యక్తులు వారి వద్ద నున్న ఏటీఎం కార్డుల ద్వార డబ్బులు డ్రా చేసుకుందామని తూప్రాన్ లోని ఎస్బిఐ బ్యాంక్ సమీపంలో ఉన్న ఎటిఎం సెంటర్ వద్దకి వచ్చి వాళ్ళకు డబ్బులు డ్రా చేయరాక పోయేసరికి అక్కడే ఉన్న వ్యక్తులకు వారి ఏటీఎం కార్డులు ఇచ్చి పిన్ నెంబర్లు చెప్పి డబ్బులు తిసి ఇవ్వమని కోరగా... ఇద్దరి ఖాతాదారుల వద్ద నుండి గుర్తు తెలియని వ్యక్తులు పిన్ నెంబర్ లు తెలుసుకొని వారికి సహాయం చేసే ప్రయత్నంలో వేరే ఏటీఎం కార్డు ఇచ్చి వారిని మోసం చేయడం జరిగింది. ఏటీఎం కార్డులను దొంగిలించిన గుర్తు తెలియని వ్యక్తులు వేరే ఏటీఎంల వద్దకు వెళ్లి డబ్బులు డ్రా చేసుకున్నారు. డబ్బులు పోయాయని గమనించిన ఏటీఎం ఖాతాదారులు పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయగా ఈవిషయం పై తూప్రాన్ పోలీస్ కేసు నమోదు చేసుకోవడం జరిగింది ఇదే కేసును దర్యాప్తు చేస్తుండగా ఏటీఎంల వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఆ వ్యక్తిని పట్టుకొని విచారించగా అతని పేరు శాహేద్ తండ్రి ఇస్రాయెల్, 44 సంలు, కులం: ముస్లిం, వృత్తి జెసిబి డ్రైవర్, మాలుక గ్రామం, హాతీన్ తాలుఖ, పలువాల్ జిల్లా, హర్యానా రాష్ట్రానికి చెందిన వాడు అని వెల్లడించాడు. తూప్రాన్ లో రెండు ఏటీఎం.లు మార్చింది కాక శామీర్ పేట్ లో సైతం ఇద్దరు కలిసి ఒక వ్యక్తి ఏటీఎం కార్డును మార్చి 10 వెయ్యిల రూపాయలు చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడు. అతని వద్ద నుండి వివిధ బ్యాంక్ లకు సంబందించిన 28 డెబిట్ కార్డు లు, 45,000 రూపాయల నగదు, ఒక సెల్ ఫోన్ తూప్రాన్ పోలీస్ లు స్వాదిన పర్చుకున్నారు. షకీల్ అనే దుండగుడు పరారిలో ఉండగా ఆ వ్యక్తిని పట్టుకునే ప్రయత్నం చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఓటర్ లీస్ట్‌పై సమీక్షా



నవతెలంగాణ-మనూర్

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాజకీయ పార్టీ నాయకులతో గురువారం మనూర్ నాగల్గిద్దా మండలం పరిషత్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఓటర్ లిస్టులు ఆయా గ్రామ పంచాయతీలో పెట్టడం జరిగిందని, ఎవరికైనా అభ్యంతరం ఉంటే రాత పూర్వకంగా తెలపాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కులకర్ణి మహేష్ రావ్ నాయకులు సుభాష్ పాటిల్ విట్టల్ రావ్ ఈశ్వరప్ప, సంజీవ్ రావ్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

అంబేద్కర్ పూలే వంటి మహనీయుల విగ్రహాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

కెవిపిఎస్ డిమాండ్

నవతెలంగాణ-సంగారెడ్డి

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం కుడిచేతిని దుండగులను కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్, సంగారెడ్డి జిల్లా కార్యదర్శి పి.అశోక్‌లు డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా శివంపేట మండలం కొంతంపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం కుడి చేతి బాగాన్ని దుండగులు ధ్వంసం చేసి అవమానించారాని ప్రభుత్వం పోలీసు యంత్రాంగం వెంటనే దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే విగ్రహాన్ని పునర్ ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్ పూలే వంటి మహనీయుల విగ్రహాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలనీ కోరారు.

ఎస్-3 అస్పత్రిలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని ఎస్-3అస్పత్రిలో 21వ తేదీన ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్ -3 అస్పత్రి నిర్వాహకులు జోసెఫ్ స్టాలిన్ తెలిపారు. ఈ వైద్య శిబిరం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు కొనసాగుతుందన్నారు. వైద్య శిబిరంలో భాగంగా అంకాలజి క్యాన్సర్ సేవలు, లాప్రోస్కోపిక్ పరీక్షలు, మహిళలకు బ్రెస్ట్ కాన్సర్ పరీక్షలు, స్త్రీల వ్యాధులకు సంబంధించిన చికిత్సలు, తల, మెడలకు సంబంధించి ఎదురయ్యే ఇబ్బందులకు చికిత్స, యురాలజీ, నెఫ్రాలజి, ఆర్థో విభాగాలకు, ఫిజియో థెరఫీకి సంబంధించి ఉచిత పరీక్షలను చేస్తామని వివరించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో కర్ణాటక రాష్ట్రం బీదర్ కు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు పాల్గొని, ఆయా విభాగాలలో ఉచిత వైద్య పరీక్షలు చేస్తారని అయన తెలిపారు. వివరాలకు 9701545063, 9391985050 ఫోన్ నెంబర్‌లను సంప్రదించగలరని విజ్ఞప్తి చేశారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్

నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్ చెరు పట్టణంలోని ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్య సంవత్సరానికి బీబీఏ -1, హిస్టరీ -1 అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ తెలిపారు. అభ్యర్థులు బీబీఏ, ఎంబీఏ, హిస్టరీకి సంబంధిత సబ్జెక్టులో పీజీ డిగ్రీ కలిగి 55 శాతం, ఎస్సీ ఎస్టీలకు 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత పొంది ఉండాలని, నెట్, సెట్, పీహెచ్డీ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని, ఈ నెల 21 తేదీన ఉదయం 11 గంటల నుంచి రెండు గంటల వరకు ఇంటర్వ్యూలు పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సంబంధిత పత్రాలతో కళాశాలలో నేరుగా హాజరై ఇంటర్వ్యూలో పాల్గొన్నారు.

విదేశీ విద్యకు ధరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించే వారు స్కాలర్ షిప్ పొందేందుకుగాను అక్టోబర్ 15వ తేదిలోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.జగదీశ్ కోరారు. జిల్లాలోని బీసీ, ఈబీసీ వర్గాలకు చెందిన వారు మహాత్మాజ్యోతిభాపూలే బి.సి. ఓవర్సీస్ విద్యానిది పథకం ద్వారా అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్

నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్ చెరు పట్టణంలోని ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్య సంవత్సరానికి బీబీఏ -1, హిస్టరీ -1 అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ తెలిపారు. అభ్యర్థులు బీబీఏ, ఎంబీఏ, హిస్టరీకి సంబంధిత సబ్జెక్టులో పీజీ డిగ్రీ కలిగి 55 శాతం, ఎస్సీ ఎస్టీలకు 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత పొంది ఉండాలని, నెట్, సెట్, పీహెచ్డీ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని, ఈ నెల 21 తేదీన ఉదయం 11 గంటల నుంచి రెండు గంటల వరకు ఇంటర్వ్యూలు పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సంబంధిత పత్రాలతో కళాశాలలో నేరుగా హాజరై ఇంటర్వ్యూలో పాల్గొన్నారు.